# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 28 ❖ Issue - 9 ❖ July 2021



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-28 Issue-9
July 2021

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Regional Coordinators*

**Nagamalleswara Panchumarthi**
Appalachian

**Srinivas Vuyyuru**
Capital

**Sateesh Komman**
DFW

**Sunil Koganti**
Mid-Atlantic

**Hanumantha Cherukuri**
Midwest

**Pradeep Kumar Gaddam**
New England

**Vamsi Vasireddy**
New Jersey

**Dilipkumar Musunuru**
New York; 5167387994

**Srinivas Gogineni**
North

**Sai Bollineni**
North Central

**Padma Bhogavalli**
North West

**Ram Thota**
Northern CA; (408) 393-6782

**Ravi Vadlamudi**
Ohio Valley


**Sarit Kommineni**
Rocky Mountains

**Kishore Yarlagadda**
South Central

**Venkata Ramana Meesala**
South East

**Ratna Gummadi**
South West; (713) 876-7919

**Prathap Cherukuri**
Southern CA




**ముఖచిత్రం:**
**శిరీష బండ్ల**




**తానా నూతన అధ్యక్షుల సందేశం** 07



**విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్రై సైకిళ్ల పంపిణీ** 20



**శ్రీ పి.వి. నరసింహారావు శతజయంతి శుభాకాంక్షలు** 24



**ఫేస్ షీల్డ్‌ల పంపిణీ** 22



**అభినందన బండర్ల శిరీష** 26




**వంశీ పాలమారిన జ్ఞాపకాలు** 42


## ఇంకా...


Editorial ... 05
TANA Executive Committee ... 10
TANA Regional Coordinators ... 11
TANA Board of Directors ... 12
TANA Foundation ... 13
TANA Past President's Message ... 14
TANA Foundation Chairman's Message... 16
TANA Foundation Donation Form ... 18

కథ - ఎక్కడ పుడతావ్?
వేణు నక్షత్రం ... 30

డా. ఊటుకూరి వెంకట సత్యనారాయణ చిత్రసీమకు అందించిన ఎనలేని సేవలు ... 38

కథ - మిథున లగ్నం
కె. సభా ... 50

వంద రోజులు ఆడిన సినిమా
- శ్రీ అట్లూరి & జలపతి ... 60


By Dream-Wallpaper.com





# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి, అందరికీ అభినందనలు.

తానా కొత్త కార్యవర్గానికి హృదయపూర్వక ఆహ్వానం.

గత రెండేళ్ళుగా తానాపత్రిక సంపాదకవర్గానికి తన సహాయ సహకారాలందించిన జయశేఖర్ తాళ్ళూరిగారికీ, రవి పొట్లూరిగారికీ కృతజ్ఞతలు. ముఖ్యంగా జయ్ తాళ్ళూరిగారు సదా అందుబాటులో వుండి పత్రిక రెండేళ్ళపాటు నిర్వర్తించడానికి ఎంతో సహకరించారు.

కొత్త అధ్యక్షులు అంజయ్య చౌదరిగారూ కూడా పత్రిక నిర్వహణలో తమ సహాయ సహకారా లుంటాయని హామీ ఇచ్చారు.

ఒకప్పుడు విమానయానం గగనకుసుమంలా వుండేది. సాంకేతిక ప్రగతి పెరిగి కాలక్రమేణా విమానయానం అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు అంతరిక్షం అందుబాటులోకి వచ్చింది. ఈ నెల కొంతమంది అంతరిక్షయానం చేసి వచ్చారు. అందులో ఒక భారతీయ స్త్రీ, అందునా మన తెలుగమ్మాయి, శిరీష బండ్ల ఆ అయిదుగురిలో ఒకరు కావడం మనందరికీ మరింత గర్వకారణం. అందుకే ఈ నెల ముఖచిత్రం ఆమెకు అంకితం ఇచ్చాము.

క్రితం సంచికలో కారా మాస్టారి గురించి వచ్చిన రచనలు బావున్నాయని ఎంతోమంది అభినందించారు.

ఈ సంచికలో కూడా ప్రత్యేక వ్యాసాలూ, కథలూ, సినిమా కబుర్లూ, తానా కార్యకలాపాల సమాచారమూ వున్నాయి. చదివి మీ అభిప్రాయాలు చెప్పండి.

అభినందనలతో...
సాయి బ్రహ్మానందం





## President's Message

**ANJAIAH CHOWDARY LAVU**

***President - 2021-23***

అందరకీ నమస్కారం !

అమెరికాలోని తెలుగువారందరినీ ఒక్కటి చేసిన దశాబ్దాల చరిత్ర కలిగిన తానా సంస్థకు నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఎందరో మహానుభావుల సారథ్యంలో ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన స్థానాన్ని పొందిన అత్యున్నతమైన తానా వంటి సంస్థకు అధ్యక్షుడు కావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఇంతటి మహోన్నతమైన తానా సారథ్య బాధ్యతలను నా భుజస్కందాలపై ఉంచిన తెలుగు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కొత్త టీమ్ అంతా కలిసి 'తానా' ప్రతిష్ట మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మాట ఇస్తున్నాను. కుల, మత, ప్రాంత, వర్గ వైషమ్యాలు లేని ఒక గొప్ప వేదికగా రానున్న రెండేళ్లలో తానా ఖ్యాతి ఇనుమడింపజేసే ఎన్నో వినూత్న కార్యక్రమలకు శ్రీకారం చుట్టబోతున్నాము. తానా చేసే కార్యక్రమాలు ప్రపంచ నలుమూలలా ఉండే తెలుగు ప్రజలందరికి చేరేలా, తానా సభ్యుల సంఖ్య మరింత పెరిగేలా, తానా సంస్థ బలోపేతానికి మరియు తానా కీర్తిప్రతిష్టలు దశదిశలా విస్తరించేలా కృషి చేస్తాము. నేను, మా కార్యవర్గ సభ్యులందరమూ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం.

తెలుగువాడి గుండె చప్పుడుగా ఉన్న తానా *TEAM SQUARE*ని తెలుగువారికి ఏ ఆపద వచ్చినా ఆపన్నహస్తం అందించటంతోపాటు అమెరికా మారుమూల ప్రాంతాలకి కూడా *TEAM SQUARE* సేవా కార్యక్రమాలు మరింత చేరువగా తీసుకువెళ్లేలా కృషి చేస్తాం. తెలుగు ప్రజల అభ్యున్నతి, శ్రేయస్సు కోసం ఎన్నో వినూత్నమైన అభివృద్ధి, సేవాకార్యక్రమాలు చేపట్టడానికి దృఢ సంకల్పంతో

ఉన్నాము. అమెరికాలోని తెలుగువారికి విపత్తులు, అవాంతరాలు ఎదురైనప్పుడు త్వరితగతిన ఏర్పాట్లుచేసి ఆదుకునేలా అమెరికాలోని మారుమూల ప్రాంతాల్లో సైతం మరింతమందిని తానాలో భాగస్వామ్యం చేసేలా మెరుగైన కృషి చేయబోతున్నాం అని మా కార్యవర్గం తరఫున ఘంటాపథంగా చెప్తున్నాను. క్రొత్తవారిని తానాలో మరింత చురుకుగా పనిచేయటానికి ప్రోత్సహిస్తాము. దీని ద్వారా అమెరికా, కెనడాలో ఉన్న ప్రతి చిన్న నగరాలలో తానా సేవలు విస్తృతం చేయడానికి నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా సేవలను అందించడానికి సమగ్ర విధానంతో ముందడుగు వేసేలా చేస్తుంది.

నేటి బాలలే రేపటి పౌరులన్న నిజాన్ని గౌరవిస్తూ యువతరానికి పెద్దపీట వేస్తూ వారి వికాసానికి, విజ్ఞానానికి మెరుగులు దిద్దే దిశగా అడుగులు వేయబోతున్నాం. వ్యక్తిత్వ వికాసమే సమాజాభివృద్ధికి పరమావధి. అందుకే పిల్లల్లో, యువకుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా తానా కృషి చేస్తుంది అని మాట ఇస్తున్నాను. భాష, విద్య, వైద్య, వైజ్ఞానిక, ఉద్యోగావసరాలు, క్రీడలు, మానసికవికాసం ప్రధాన అంశాలుగా పాటిస్తూ గత రెండు దశాబ్దాల నా అమెరికా అనుభవాన్ని ఉపయోగించుకుంటూ తానాని మరింతమందికి చేరువచేస్తూ, అనుభవజ్ఞుల సలహాలు అమలుచేస్తూ తానా ఖ్యాతి నాలుగు కాలాలపాటు నిలిచిపోయే మంచి పనులు చేయడమే మా లక్ష్యం.

తానా ఫౌండేషన్ ద్వారా తానా 5కె రన్, తానా స్కాలర్‌షిప్స్, తానా హెల్త్ క్యాంప్స్ (Eye Camps, Cancer Screening Camps), అనాథ సేవా కార్యక్రమాలు, వారధి, గ్రంధాలయాల అభివృద్ధి, తానా డిజిటల్ క్లాస్‌రూమ్స్ నిర్మాణం వంటి ప్రస్తుతం ఉన్న కార్యక్రమాలతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు తానా ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా అందిస్తామని మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నాము.

TANA CARES విభాగం ద్వారా TANA CURIE, TANA BACKPACK, బోన్‌మారో డ్రైవ్స్, బ్లడ్ డ్రైవ్స్, ఫుడ్ అండ్ టాయ్ డ్రైవ్స్, విల్ సెమినార్లు, ట్రైనింగ్ వర్క్‌షాప్స్, టాక్స్ సెమినార్లు, కాలేజీ ప్లానింగ్ సెమినార్లు, ఫైనాన్సియల్ ప్లానింగ్ సెమినార్లు, వెబినార్లు , CPR కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరిన్ని సేవా కార్యక్రమాలు అందించటానికి మా శక్తివంచన లేకుండా కృషిచేస్తాం.

తానా ఆధ్వర్యంలో రైతుల కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నది మా ఆలోచన. SAT, ACT కోచింగ్ లతో పాటుగా సమ్మర్ క్యాంప్‌లు, బాలోత్సవాలు నిర్వహిస్తాము. తానా మిషన్ స్టేట్‌మెంట్స్‌కు అనుగుణంగా తెలుగు సాహిత్య కార్యక్రమాలను ప్రపంచ నలుమూలలా తీసుకువెళ్లటం, ప్రపంచ సాహిత్యవేదిక, ప్రపంచ సాంస్కృతిక మహోత్సవ కార్యక్రమం చేపట్టటానికి కృషి చేస్తాము. ప్రాచీనకళలకు, తెలుగుభాషకు సేవలు చేస్తున్న మహామహులను గౌరవిస్తూ వారిని తగు రీతిలో ప్రోత్సహిస్తూ, గౌరవ సత్కారాలు అందజేస్తాము. సొగసైన అజంత భాష తెలుగుని నేటి తరాల పిల్లలకు మరింత చేరువ చేసేలా, వారికి భాషా సౌందర్యం అవగతమయ్యేలా ప్రణాళికలు వేస్తాము.

పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చినా కరిగిపోవచ్చు. కానీ వారికి మనం అందించే విద్య, భాష మరెన్నో తరాలకు ఆ జ్ఞానాన్ని చేరేలా చేస్తుంది. కొన్ని వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగుభాషని ముఖ్యంగా అమెరికా వంటి దేశాల్లో ముందు తరాలకు చేరేలా చేయవలసిన బృహత్తర బాధ్యత తానా వంటి సంస్థల భుజస్కందాల మీద ఉంది అని నేను విశ్వసిస్తున్నాను. అమ్మభాష కమ్మదనం తరతరాలు వర్ధిల్లేలా "తానా పాఠశాల'ను మరింత మంది విద్యార్థులకు చేరువ చేసేలా విస్తృత చర్యలు తీసుకోబోతున్నాం.

కొత్తగా తానా మెడికల్ ఫోరమ్, *TANA Membership Benefit Program*, ఇమ్మిగ్రేషన్ ఫోరమ్ ఏర్పాటుతో పాటుగా యువతకు అవసరమైన మార్గదర్శకం చేరువ చేస్తాము. యువత, మహిళల అభ్యున్నతి కోసం వివిధ కార్యక్రమాలు విస్తృత పరుస్తూ వారి పాత్రను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తాము. మహిళా సాధికారత పెంచేందుకు సెమినార్లు, వెబినార్లు నిర్వహించి వారి అభివృద్ధిలో విశిష్టపాత్ర పోషించడానికి ప్రయత్నం చేస్తాము. అమెరికాలో ఉన్న తెలుగు యువతకు మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటుగా వారి భవిష్యత్తుకు అవసరమైన విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందించడంతోపాటు అందుకు అవసరమైన యూత్ ఫెస్టివల్స్, సెమినార్స్‌ను విస్తృత స్థాయిలో నిర్వహించాలని సంకల్పించాము.

తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ (BOD), ఫౌండేషన్ యొక్క ఆలోచనలను అందరి సమన్వయంతో అందించటానికి, మా కార్యవర్గసభ్యులతో, ఇతర సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదిస్తాము. గడిచిన ఏళ్లలో తానా సమర్థవంతమైన ఎన్నో రకాల సేవలను ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అందించింది. గ్రామస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరిచే పేద విద్యార్థులను గుర్తించి వారికి సరైన మార్గదర్శకత్వం అందించి తద్వారా వారికి బంగారు భవిష్యత్తు కల్పించేందుకు తోడ్పడతాము. తానా విజన్‌ను, లక్ష్యాన్ని చేరడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళతాము. తెలుగు మాట్లాడే ప్రజల వారసత్వాన్ని ఉత్తర అమెరికా ప్రధానస్రవంతిలోకి తీసుకురావడానికి కృషిచేస్తాము. అదేవిధంగా తానా, అమెరికాలోని అన్ని తెలుగు సంఘాలతో కలిసి ఒక కుటుంబంలా పనిచేయటానికి మేమందరం కృషిచేస్తాము.

ఈ జట్టులో నేను ప్రధాన సభ్యుడిని మాత్రమే. మా జట్టు అభివృద్ధి సాధకుల, నిష్కల్మష మనస్కుల, అవిశ్రాంత శ్రామికుల మేటి కలబోత. సమాజ శ్రేయస్సే కుటుంబ శ్రేయస్సుగా భావించే మేలిమి హృదయమున్న కార్యవర్గం నా సొంతం అని గర్వంగా చెప్పగలను. నా ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నా వెన్నంటే ఉంటారని ఆశిస్తున్నాను.

సదా మీ సేవలో...

**అంజయ్య చౌదరి లావు**

PRESTIGIOUS GATED COMMUNITY BY
INDU INFRA PROJECTS
IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.


Club House with Smimming Pool


Childrens Play Area


Well developed Graden


Yoga& Gym Hall

Member
CREDAI

INDU
INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*

# REGIONAL COORDINATORS




**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Komman**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*



**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Nagendra Srinivas Kodali**
*Director (Non-Donor)*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Murali Vennam**
*Director*



**Lakshmi Devineni**
*Director (Donor)*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*
*Chairman, TANA Foundation*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*





**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*


# TANA FOUNDATION 2021-2023


**Ramakanth Koya**
*Foundation Trustee*


**Ravi Samineni**
*Foundation Trustee*


**Viswanath Nayunipati**
*Foundation Trustee*


**Suresh Puttagunta**
*Foundation Trustee*


**Venkata R Yarlagadda**
*Foundation Trustee*


**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*


**Kiran Gogineni**
*Foundation Trustee*
*Non Donor*


**Purushotham C Gude**
*Foundation Trustee*
*Non Donor*


**Vinay Maddineni**
*Foundation Trustee*
*Non Donor*


**Srinivas Oruganti**
*Foundation Trustee*
*Non Donor*


**Srikanth Polavarapu**
*Foundation Trustee*
*Non Donor*


**Vidyadhar Garapati**
*Foundation Trustee*
*Donor*


**Sasikanth Vallepalli**
*Foundation Trustee*
*Donor*


**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

Thank you



## Past President's Message

**JAYASEKHAR TALLURI**
*Past President - 2019-2021*

అందరికీ నమస్కారాలు. తానా అధ్యక్షుడిగా నా పదవీకాలం ముగిసింది. ఈ రెండేళ్ల కాలంపాటు విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరించిన తానా సభ్యులకు, కార్యవర్గ సభ్యులకు, దాతలకు, వాలంటీర్లకు అందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతనంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న తానా అధ్యక్షులు శ్రీ అంజయ్య చౌదరిగారికి, వారి కార్యవర్గసభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన, పెద్దదైన తెలుగు సంస్థ తానా అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసి, తెలుగువారికి సేవచేసే అవకాశాన్ని మీరు ఇచ్చారు. మీరిచ్చిన ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమర్థంగా నా పాత్రను నిర్వహించానన్న సంతృప్తి నాకు ఉంది. నా పూర్తి శక్తి సామర్థ్యాలను, సమయాన్ని వెచ్చించి విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి తానా ప్రతిష్టను ఇనుమడింప చేయగలిగానని నేను భావిస్తున్నాను. మా కార్యవర్గసభ్యులు అందరూ కలసి తానాపట్ల అందరిలో విశ్వసనీయత పెంచడానికి, తానా సేవలను విశ్వవ్యాప్తం చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేశాము. సఫలీకృతులం అయ్యాము. అందులో ఎటువంటి సందేహం లేదు.

తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతులను పరిరక్షించటం, భావితరాలకు అందించడం అనే తానా మిషన్ స్టేట్‌మెంట్ అమలుచేయడంలో దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేయగలిగాము. నూతన వ్యవస్థలను ఏర్పాటు చేయగలిగాము. 'అమ్మానాన్న గురువు పద్యార్చన' ఆరు లక్షల మంది బాల బాలికలతో అపూర్వంగా నిర్వహించాము. అమెరికాలో తెలుగుభాష పునాదుల కోసం ఉద్దేశించిన 'పాఠశాల', మరియు కళాశాల వ్యవస్థలను వ్యయప్రయాసలకు వోర్చి పునర్వ్యవస్థీకరణ

చేశాము.యువతరం కోసం SAT, ACT వంటి ఫ్రీ కోచింగ్ శిబిరాలు నిర్వహించాము. 'తానా మ్యాట్రిమోనీ' లాంటి ఎంతో ప్రయోజనకరమైన వ్యవస్థలను రూపొందించాము. '

అమెరికాలో బాలోత్సవం', "పర్యావరణ దినోత్సవం', 'ప్రపంచ సాంస్కృతిక మహోత్సవం' (40 దేశాలలో ఉన్న వంద సంస్థలతో కలిసి) వంటి ఎన్నో ఎన్నెన్నో అసంఖ్యాకమైన కార్యక్రమాలు నిర్వహించాము. ప్రపంచంలో ఉన్న తెలుగు భాషాభిమానులను, తెలుగు కవులను, రచయితలు అందరినీ ఒకే వేదిక మీదకు తీసుకువచ్చే ఉద్దేశంతో 'తానా ప్రపంచ సాహిత్యవేదిక'ను నిర్మించి ప్రతినెలా నిర్విఘ్నంగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. సాహితీచరిత్రలో ప్రతిష్టాత్మకంగా 'ప్రపంచ మహాకవి సమ్మేళనం-21' (23 దేశాలలోని 21 సంస్థలతో కలిసి) నిర్వహించాము. సాహిత్యరంగంలో, భాషా సేవారంగాలలో మునుపెన్నడూ లేని ఉత్సాహాన్ని నింపగలిగాము.

కోవిడ్ ఫస్ట్ వేవ్‌లో తానా ఫౌండేషన్ సమన్వయంతో లక్షలాది మందికి అన్నదానం, నిత్యావసర వస్తువుల పంపిణీ, లక్షల మాస్కులు పంపిణీ చేసాము. కోవిడ్ సెకండ్ వేవ్ సందర్భంగా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, వెంటిలేటర్లు విరివిగా తెలుగు రాష్ట్రాలలో పంపిణీ చేసాము. ఇంకా ఎన్నెన్నో కార్యక్రమాలు నిర్వహించ గలిగాము.

తానా మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరిక మాకు ఉంది. కానీ అది జరిగే పరిస్థితులు ఈనాడు లేవని మీ అందరికీ తెలుసు. తెలుగు రాష్ట్రాల్లో కరోనా ప్రభావంతో మనవారు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే మనం ఇక్కడ ఉత్సవాలు జరిపించడం అంతా శ్రేయస్కరం కాదనిపించింది.ఈ పరిస్థితుల్లో ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేయడం మంచిపని కాదనిపించింది. రెండేళ్ల కాలంలో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం నాకు కలిగింది. ఎన్నో నేర్చుకున్నాను. మీరు నామీద చూపించిన అభిమానం ఎప్పటికీ మర్చిపోలేను.

పదవిలో ఉన్నా లేకపోయినా తానా సేవ కోసం నేను ఎప్పుడూ ముందు ఉంటానని తెలియజేసుకుంటూ... సెలవు తీసుకుంటున్నాను.

నమస్కారం.

మీ

**తాళ్లూరి జయశేఖర్**



**నిరంజన్ శృంగవరపు**
తానా ఫౌండేషన్ ఛైర్మన్

# రెండేళ్ల సేవల ప్రయాణం...

గత రెండేళ్ళలో తానా ఫౌండేషన్ ఛైర్మన్‌గా కమ్యూనిటీకి సేవలందించే అవకాశం నాకు లభించింది. ఈ రెండేళ్ళలో తానా ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలు, కార్యక్రమాలు ఎంతోమంది ప్రశంసలందు కున్నాయి. తెలుగువారు ఎక్కడ ఉన్నా సహాయపడటమే లక్ష్యంగా తానా ఫౌండేషన్ గత రెండేళ్ళలో ఎన్నో కార్యక్రమాలను చేసింది. ముఖ్యంగా కోవిడ్ సమయంలో తెలుగు రాష్ట్రాల్లో తానా ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలు ఎంతోమందిని ఆకట్టుకున్నాయి. తానా ఫౌండేషన్ సభ్యులు, తానా నాయకులతో కలిసి వారివారి గ్రామాల్లో పట్టణాల్లో, నగరాల్లో చేసిన సేవా కార్యక్రమాలు, అలాగే ఫౌండేషన్ తరపున అనాథ శరణాలయాలకు, విద్యార్థులకు, వికలాంగులకు ఇతరులకు అందించిన సహాయ, చేయూత కార్యక్రమాలు, వైద్యశిబిరాలు వంటివి ఎంతోమందికి ఉపయోగపడ్డాయి. లక్షలాదిమందికి ఈ రెండేళ్ళలో తానా ఫౌండేషన్ సహాయం అందించింది. వేలాది అనాథ సంస్థలకు, వృద్ధుల శరణాలయాలకు, ఇతర ఎన్‌జీవో సంస్థలకు కూడా తానా ఫౌండేషన్ సహాయపడిరది.

ఈ రెండేళ్ల సమయంలోనే కోవిడ్ మహమ్మారి ప్రజల జీవనాన్ని ఎంతగా ఇబ్బందులు పెట్టిందో మనకు తెలుసు. తెలుగు రాష్ట్రాలతోపాటు అమెరికాలోని మనవాళ్లంతా చాలామంది కష్టాలను ఎదుర్కొన్నారు. ఇలాంటి సమయంలో తానా ఫౌండేషన్ చేసిన సేవలు వారికి ఆసరాగా నిలిచాయి. ఎంతోమందికి మార్గదర్శనం అయ్యాయి.  లక్షలాదిమందికి తానా ఈ సమయంలో సేవలను అందించడం వారంతా ఆశీర్వదించడం మాకెంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించింది. కరోనా సేవా కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నాయి నిన్ననే ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను తెలుగు రాష్ట్రాలకు పంపించడం జరిగింది. అవసరమైన మందులను కూడా పంపిణీ చేస్తున్నాము. అలాగే ఈ కరోనా సమయంలో ఎంతోమంది ఉపాధిని కోల్పోయారు. ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. ఈ సమయంలో ఆ కుటుంబాల్లో చదువుతున్న ప్రతిభకల విద్యార్థులు తమ చదువును మధ్యలో ఆపేయకుండా వారికోసం చేయూత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఎంతోమందికి స్కాలర్‌షిప్‌లను అందించడం జరుగుతోంది. అలాగే ఎన్నో కార్యక్రమాలను ఈ రెండేళ్లకాలంలో కొత్తగా ప్రవేశపెట్టి నిర్వహించాము. ఆదరణ కార్యక్రమం ద్వారా వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశాము.

చివరిగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి మాకు ఎంతో తోడ్పాటును ఇచ్చిన దాతలు, కార్యక్రమ నిర్వహణలో సహాయపడిన వలంటీర్లు, ఇతరులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

ధన్యవాదాలతో...
**నిరంజన్ శృంగవరపు**

# Vadilal
Ice creams

## రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal, a brand with a 100-year-old legacy of serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ________________________________________________

Address: ________________________________________________________

Email Address:___________________________ Phone:___________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: __________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: _______________________________________________

CV Code: ______________


*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

### తానా ఆదరణ

# విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ట్రై సైకిళ్ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)వారి సేవలు అభినందనీయమని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కొనియాడారు. తానా ఫౌండేషన్ సహకారంతో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో నిరుపేద లైన నలుగురు విద్యార్థులకు రూ.45 వేలు విలువచేసే ల్యాప్‌ట్యాప్‌లు, దివ్యాంగుడికి రూ. 1,50,000 విలువ చేసే ట్రై సైకిల్‌ను అందజేశారు.

గుంటూరు పట్టణంలోని, జేకేసి రోడ్డులో గల ఎంపీ కార్యాలయంలో ఈ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, తానా ఫౌండేషన్ తెలుగువారికి ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. కోవిడ్ సమయంలో కూడా ఫ్రంట్‌లైన్









వారియర్స్‌కు మెడికల్ కిట్‌లు అందజేశారని, అంబులెన్స్ సర్వీస్‌లు కల్పించారని, వీటితోపాటుగా నిరుపేదలైన విద్యార్థులకు ఆర్థికసాయాలు, పేద ప్రజలకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నా రన్నారు.

ఈ ఫౌండేషన్ మరింత అభివృద్ధి చెంది విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తానా ఫౌండేషన్ తరుపున సామినేని రవి, రామ్ చౌదరి, తాళ్లూరి జయశేఖర్, శృంగవరపు నిరంజన్, రమాకాంత్ కోయ, గోపాల్ శీలంనేని సహకారంతో ల్యాప్‌ట్యాప్‌లు, ట్రై సైకిల్ అందించామని సంఘ సభ్యులు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ తరుపున రమాదేవి, రోహిత్, వెంకటేశ్వరరావు, వినీత, శ్రీచరణ్ పాల్గొన్నారు.







# తానా వారిచే ఫేస్ షీల్డ్‌ల పంపిణీ

తానా వారి సౌజన్యంతో సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాటూరుపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్‌కు ఫేస్ షిల్డ్‌లను అందజేశారు.

గతంలో కూడా తానాతో కలిసి సామినేని ఫౌండషన్ ఆరోగ్య కేంద్రానికి 100 మెడికల్ కిట్లను, పల్స్ ఆక్సి మీటర్లను అందజేశారు. కార్యక్రమంలో నెల్లూరి రవి, మాదల రాంబాబు, మాదల నరసింహరావు, గడ్డం వాసు, గంద్ర నరసింహారావు, నెల్లూరి రవీందర్, చిలువేరు శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.







Razberry's
Making Moments Memorable

YOUR DAY ... YOUR VISION

Weddings • Sweet 16
Social Events • Corporate Events

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

\Razberrys.Banquet.center

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

**CURIE LEARNING**
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# శ్రీ పి.వి. నరసింహారావు శతజయంతి శుభాకాంక్షలు



28 June 1921 – 23 December 2004
**Former Prime Minister**

బహుభాషావేత్త, రాజనీతిజ్ఞులు, దార్శనికులు, రాజకీయ దురంధరులు, భారతదేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాద్యులు, ఒకే ఒక్క తెలుగువారు, తెలుగుజాతి కేతనాన్ని ఢిల్లీ గద్దెమీద రెపరెపలాడించిన తెలుగుబిడ్డ, తెలుగువారి ఠీవీ- పి.వి. నరసింహారావుగారి శతజయంతి సందర్భంగా తానా తరపున హార్ధిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

భారత ఆర్థికవ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుబడుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత ఆయన సొంతం. జూన్ 28, 1921లో జన్మించిన వీరు, 1957లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించి, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి దేశ ప్రధాని పదవిని చేపట్టడం తెలుగువారందరికీ గర్వకారణం.

రాజకీయాలలో తీరికలేకుండా ఉన్నా, వారు సాహిత్యకృషిని విడువలేదు. వారికి 17 భాషలలో ప్రవేశం వుండటం వారి భాష పరిజ్ఞానానికి, భాషాశక్తికి, భాషాసక్తికి నిదర్శనం. విశ్వనాథ సత్యనారాయణగారు రాసిన ‘వేయిపడగలు’ నవలను హిందీలోకి అనువదించారు. ‘ఇన్‌సైడర్’ పేరుతో ఆత్మకథాత్మక నవల రచించారు. ఇవే కాకుండా వారు అనేక రచనలు చేశారు. సాహిత్యాన్ని, భాషని ఇతోధికంగా ప్రోత్సహించారు.

తెలుగువారి స్ఫూర్తిని, కీర్తిని నలుదిశలా వ్యాప్తి చేసిన అసాధారణ ప్రతిభామూర్తి- శ్రీ పి.వి. నరసింహారావు గారు చిరస్మరణీయులు.

**జయ్ తాళ్లూరి**

28 జూన్ 2021

**అధ్యక్షులు - *2019-21***
**ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)**


Enjoy Araku
Boomi Instant Coffee
Arabica Beans from Araku Valley
Award Winning Beans
Quality Highly Ranked by Specialty Coffee Association
No Chicory. 100% Pure Coffee
Tastes like Filter Coffee
Available at your local Indian stores.
araku boomi instant coffee
boomi
100 % natural
araku boomi instant coffee
Net Weight 3.50 oz (100 g)
wecare@boomicoffee.com
boomicoffee.com



# ఆకాశపు అంచుదాకా తెలుగమ్మాయి...

## బండ్ల శిరీష

***వినువీధిలో తెలుగు పతాక ఎగిరింది! తెలుగమ్మాయి శిరీష బండ్ల (34) ఆస్ట్రోనాట్ 004గా అంతరిక్షపు అంచుల దాకా వెళ్లొచ్చారు! ఆ ఘనత సాధించిన భారత మహిళలు కల్పనా చావ్లా, సునీత విలియమ్స్ సరసన నిలిచారు. అంతరిక్ష యాత్రకు వెళ్లిన నాలుగో ఇండియన్‌గా చరిత్ర సృష్టించారు.***

***'పెరిగి, పెద్దయి వ్యోమగామిగా అంతరిక్షంలోకి దూసుకుపోవాలి,' అని చిన్నప్పుడు తాను కన్న కలలను ఆమె నిజం చేసుకుంది.***

కల్పన చావ్లా, సునీత విలియమ్స్ తర్వాత రోదసిలోకి ప్రయాణించిన మూడో భారతీయ మహిళ, తొలి తెలుగు మహిళ శిరీష బండ్ల.

తెలుగమ్మాయి బండ్ల శిరీష 11 జులై, ఆదివారం అంతరిక్షంలోకి ప్రయాణించింది. వర్జిన్ గెలాక్టిక్ సంస్థకు చెందిన వీఎస్ఎస్ యూనిటీ వ్యోమనౌకలో రోదసిలోకి దూసుకెళ్లింది. అమెరికాలోని న్యూ మెక్సికో నుంచి ఈ ప్రయోగం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో జన్మించిన శిరీష హ్యూస్టన్‌లో పెరిగి, అక్కడే విద్యనభ్యసించి ఏరోనాటికల్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. వర్జిన్ గెలాక్టిక్‌లో ఈ ఏడాది జనవరి నుంచి ప్రభుత్వ వ్యవహారాలు-పరిశోధన కార్యకలాపాల విభాగానికి ఆమె ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

బాల్యం నుంచీ వ్యోమగామి కావాలనుకున్న శిరీష, ఎట్టకేలకు తన కలను నెరవేర్చుకోవడం విశేషం. ఈ ప్రయాణంలో వర్జిన్ గెలాక్టిక్ సంస్థ అధినేత సర్ రిచర్డ్ బ్రాన్సన్ కూడా ఉన్నారు. ఈ ప్రయోగం విజయం అనంతరం వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లాలనేది వర్జిన్ సంస్థ యోచన.

'వీఎస్ఎస్ యూనిటీ' వ్యోమనౌకలో.. వర్జిన్ గెలాక్టిక్ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్, మరో నలుగురితో కలిసి ఆమె అంతరిక్షంలోకి దూసుకు

పోయారు. అంతేకాదు, ఈ యాత్రతో అంతరిక్ష యానంలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. ఆకాశం గురించి అన్నీ చదువుకుని, తెలుసుకున్న ఆస్ట్రోనాట్లే కాక, ఆసక్తి ఉన్న మామూలు పౌరులు సైతం ఆకాశపు అంచుల దాకా వెళ్లడానికి కొత్త దారులు తెరుచుకున్నాయి!! రిచర్డ్ బ్రాన్సన్ చేపట్టిన మిషన్ యూనిటీ 22 వాణిజ్యపరమైన అంతరిక్ష యానాలకు నాందీవాచకమైంది.

న్యూమెక్సికో (అమెరికా)లోని జోర్నాడా డెల్ ముయెర్టో ఎడారిలో నిర్మించిన 'స్పేస్‌పోర్ట్ అమెరికా' బేస్ నుంచి వీఎంఎస్ ఈవ్ వాహక విమానం బ్రాన్సన్ బృందంతో కూడిన యూనిటీ స్పేస్‌షిప్‌ను మోసు కుంటూ కొత్త భవిష్యత్తుపై కొంగొత్త ఆశలు రేకెత్తిస్తూ రయ్యిన నింగిలోకి దూసుకుపోయింది. ఆ విమానం అలా గాల్లో దాదాపు 13 కిలోమీటర్ల ఎత్తుకు చేరాక.. 'యూనిటీ' స్పేస్ షిప్ దాన్నుంచి విడివడింది. అది రాకెట్ శక్తితో పనిచేసే వ్యోమనౌక. వీఎంఎస్ ఈవ్ వాహక విమానం నుంచి విడివడ్డాక, వీఎస్ఎస్ యూనిటీ వ్యోమనౌకకున్న రెండు ఇంజన్లను మండిం చడం ద్వారా వారు మాక్ 3 వేగంతో (శబ్దానికి మూడు రెట్లు) పైపైకి ప్రయాణించి భూమి నుంచి 88 కిలో మీటర్ల ఎత్తుకు చేరుకున్నారు. అంటే... ఆకాశం అంచుల దాకా చేరుకున్నారన్నమాట.

ఆ దశలో.. స్పేస్ షిప్‌లో ఉన్నవారికి నాలుగు నిమిషాలపాటు భారరహిత స్థితి అనుభవంలోకి వచ్చింది. స్పేస్‌షిప్‌కున్న 17 కిటికీల ద్వారా వారు నీలిరంగులో మెరిసిపోతున్న భూమి అంచులను చూశారు. కొన్నినిమిషాలపాటు ఆ అద్భుత అను భవాన్ని ఆస్వాదించాక స్పేస్ షిప్ తిరుగుముఖం పట్టి భూమి దిశగా ప్రయాణించింది. మళ్లీ క్షేమంగా అదే స్పేస్‌పోర్ట్ అమెరికా బేస్‌లోని రన్‌వేపై దిగింది. అందరి హర్షధ్వానాల మధ్య బ్రాన్సన్ బృందం, పైలట్లు అందులోంచి బయటకు వచ్చారు. దీంతో ప్రపంచ మంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'యూనిటీ 22' యాత్ర ముగిసింది.

కానీ, అంతం కాదిది ఆరంభం. ఏం చేసు కోవాలో తెలియనంత డబ్బు... అంతరిక్షంలో విహ రించాలన్న ఆసక్తి ఉన్న అపర కుబేరులకు కొత్త దారులు తెరిచిన క్షణమది!!

వీఎస్ఎస్ యూనిటీ వ్యోమనౌకను ప్రయోగా త్మకంగా 2018లో, 2019లో, మళ్లీ ఈ ఏడాది మేలో అంతరిక్షంలోకి విజయవంతంగా పంపింది. అంతా



సరిగ్గానే ఉందని నిర్ధారించుకున్నాకే.. బ్రాన్సన్ ఈ మిషన్‌ను ముందుకు జరిపి, తాను అనుకున్నది సాధించారు.

ఈ మిషన్‌లో రిచర్డ్ బ్రాన్సన్‌ను ఆస్ట్రోనాట్ 001. భవిష్యత్తులో తమ వ్యోమనౌకల ద్వారా అంతరిక్షంలోకి (ఔటర్ స్పేస్) పంపే యాత్రికులకు ఆ అనుభవం తాము సరిగ్గా ఇవ్వగలమా లేదా ఈ యాత్ర ద్వారా తెలుసుకోవడమే ఆయన పని. అంటే క్వాలిటీ టెస్టింగ్ లాంటిది. ఆయన తర్వాత కీలకస్థానం బెత్‌మోజెస్‌ది (ఆస్ట్రోనాట్ 002). ఆమే ఈ స్పేస్‌షిప్ క్యాబిన్ లీడ్. టెస్ట్ డైరెక్టర్. మూడో స్థానం... క్యాబిన్ ప్రొసీజర్స్‌ను సమీక్షించే కొలిన్ బెన్నెట్‌ది (ఆస్ట్రోనాట్ 003). మన బండ్ల శిరీషది (ఆస్ట్రోనాట్ 004) నాలుగో స్థానం. ఆమె పాత్ర రిసెర్చర్ ఎక్స్‌పీరియెన్స్. ఇందులో భాగంగా మైక్రోగ్రావిటీలో మొక్కల్లో జరిగే మార్పుల గురించి పరిశోధన చేశారు.

### రూ.1.86 కోట్ల యాత్ర

అంతరిక్షంలోకి వెళ్లాలనుకునే ఔత్సాహికులకు ఆ సదుపాయాన్ని అందుబాటులోకి తేవడమే వర్జిన్ గెలాక్టిక్ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్ లక్ష్యం. నిజానికి రోదసి యానం ఆయన సొంత కల కూడా. గతంలో కూడా డెన్నిస్ టిటో, అరబ్ సుల్తాన్ వంటి అపర కుబేరులు అంతరిక్షయానం చేశారుగానీ.. అందుకు వారు చాలా ఇబ్బందిపడాల్సి వచ్చింది. ఉదాహరణకు డెన్నిస్ టిటో 1991 నుంచి నాసాను బతిమాలినా ఆయన అభ్యర్థనను నాసా అధికారులు నిరాకరించారు. దీంతో ఆయన రష్యా స్పేస్ ఏజెన్సీని అభ్యర్థించి దాదాపు రూ.148 కోట్లు ఖర్చు పెట్టి 2001లో రోదసిలోకి వెళ్లగలిగారు. అంత ఇబ్బంది లేకుండా, డబ్బు పెట్టగలిగే స్థోమత ఉన్నవాళ్లు సులువుగా అంతరిక్షంలోకి వెళ్లడానికి అవకాశం కల్పించడమే వర్జిన్ గెలాక్టిక్ సంస్థ ఉద్దేశం.

రిచర్డ్ బ్రాన్సన్ 2004లో ఈ సంస్థను స్థాపించారు. ఆయన కల వచ్చే ఏడాది నెరవేరనుంది. 2022లో ఔత్సాహిక యాత్రికులను మోసుకుంటూ వర్జిన్ గెలాక్టిక్ వ్యోమనౌక అంతరిక్షంలోకి దూసుకుపోనుంది. ఈ యాత్ర కోసం ఇప్పటికే 58 దేశాలకు చెందిన 600 మందికిపైగా కోటీశ్వరులు టికెట్లు బుక్ చేసుకున్నట్టు సమాచారం. ఆ ప్రముఖుల్లో.. లియొనార్డో డికాప్రియో, బ్రాడ్‌పిట్, ఏంజెలీనా జోలీ, రసెల్ బ్రాండ్, లేడీ గాగా, కేటీ పెర్రీ, జస్టిన్ బీబర్ వంటివారున్నట్టు సమాచారం. ఒక్కో టికెట్ ధర దాదాపుగా 2.5 లక్షల డాలర్లుగా చెబుతున్నారు. అంటే దాదాపుగా రూ.1.86 కోట్లు.

### జీవితాన్నే మార్చిన అనుభవం

చిన్నప్పటి నుంచి అంతరిక్షంలోకి వెళ్లాలన్న తన కల నెరవేరిందన్న వ్యోమగామి శిరీష బండ్ల, ఆకాశం అంచుల నుంచి భూమిని చూడటం మాటల్లో వర్ణించలేని అద్భుతమైన అనుభూతి అని, తన జీవితాన్నే మార్చేసిన అనుభవం అని అన్నారు.

“చిన్నప్పటినుంచి వ్యోమగామి కావాలని ఉన్నా నాసాలో స్థానం సంపాదించడం సాధ్యం కాలేదు. అందుకే మరో దారి వెతుక్కున్నాను. అంతరిక్షంలోకి వెళ్లాలని ఆసక్తి ఉన్న ఎంతోమందికి ఇకపై అది అందుబాటులోకి వస్తుంది. వర్జిన్ గెలాక్టిక్ సంస్థ త్వరలో మరో రెండు స్పేస్‌షిప్‌లను తయారు చేయనుంది,” అని అన్నారు శిరీష. శిరీష బాల్యంలో తల్లిదండ్రులు అమెరికాలో ఉండగా తాతయ్య రాగయ్య వద్దే హైదరాబాద్‌లో పెరిగారు. కొన్నాళ్లపాటు ఏపీలోని చీరాలలో అమ్మమ్మ వద్ద కూడా పెరిగారు. నాలుగేళ్ల వయసులో అమెరికాలోని తల్లిదండ్రుల వద్దకు చేరారు.








*Commercial complex leased to an Educational Institution located at MG Road is For Sale.*

*The complex contains 43,000 square feet on three floors. The monthly rent is $350,000.00 rs which will be increasing next year."The tenant will vacate in one year if desired. The property includes two acres of land with adequate parking and in a prestigious upcoming neighborhood. "The offering price is $15 million USA dollars. We will provide a mortgage to the qualified buyer with 30% down. The real estate taxes are $61,000.00 rs."The property was built in 1996 and in excellent condition."*

*"Interested parties please contact:*

**PRASAD MEDEPALLI**

(201) 364-7551. or email me at: vasanta07@gmail.com




*వేణు నక్షత్రం

# ఎక్కడ పుడతావ్?

పైరవీల ప్రతాప్ ఒక మినిస్టర్‌కి పి.ఏ. ఉన్నదానికీ, లేనిదానికీ పైరవీలు చేసీ చేసీ ఇంటిపేరు పైరవీ అయిపోయింది. కరోనా మహమ్మారి తన ప్రతాపం చూపుతున్న రోజుల్లో హాస్పిటల్ కోసం పైరవీ. హాస్పిటల్లో జాయిన్ అయ్యిన తర్వాత డాక్టర్ కోసం పైరవీ. చివరికి పరిస్థితి ఎంత దయనీయంగా అయిపోయింది అంటే స్మశాన వాటికలకు కూడా పైరవీ అవసరం అయ్యింది. ఇంకా దారుణం ఏమంటే, కొంతమంది కొడుకులు స్వంత తల్లితండ్రులు చనిపోతే అంతిమ సంస్కారాలు చేయడానికి కూడా ముందుకు రాని పరిస్థితి.



ఒకరోజు పొద్దున్నే మంత్రివర్యుల నుండి ఫోన్ వచ్చింది ప్రతాప్‌కి. విషయమేమంటే కరోనాతో చని పోయిన ఒక శవానికి అంతిమ సంస్కారాలు చేయా లని. తప్పదన్నట్టు తనూ ఒక పి.పి.ఇ కిట్టు ధరించి మంత్రిగారిని అనుసరించాడు పైరవీల ప్రతాప్. కరోనాతో చనిపోయిన వ్యక్తికి దగ్గరగా వెళ్లడం అదే మొదటిసారి. చాలా భయంగా ఉన్నా, అక్కడ పత్రికా ప్రతినిధులు, డాక్టర్లు, ఇంకా కొద్దిమంది చోటా మోటా ప్రజా ప్రతినిధులముందు తన సేవానిరతిని ప్రద ర్శించుకోవడానికి ఇదే మంచి అవకాశం అని మంత్రి గారితోపాటు అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నాడు. అన్ని వార్తాపత్రికల్లో మంత్రిగారితోపాటు పైరవీల ప్రతాప్ పేరు, ఫోటో కూడా ప్రముఖంగా వచ్చింది. పేపర్లో వచ్చిన పేరు చూసి సంతోషపడటం కంటే కోవిడ్19 వైరస్ ఎక్కడ అంటుకుందో అన్న దిగులు మాత్రం ఎక్కువ అయ్యింది.

ఇంటికి వచ్చి రెండు సబ్బులు అరిగేట్టు స్నానం చేసి, ఎందుకయినా మంచిదని కషాయం తాగి, గంట కొకసారి ఆవిరి పడుతున్నాడు. తుమ్ము, దగ్గు వచ్చినా బలవంతంగా ఆపుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. అనుమానం పాతరోగం అన్నట్టు మనసులో కరోనా భయం గంటగంటకూ ఎక్కువవుతుంది. భోజనం చేసి పడుకున్నాడు ప్రతాప్. దగ్గరికి ఎవ్వరినీ రానివ్వడం లేదు. శారీరకంగా, మానసికంగా బాగా అలసిపోవడం వల్ల పడుకోగానే మంచి నిద్ర పట్టేసింది ప్రతాప్‌కి.

*

కళ్లు తెరచి చూసాడు ప్రతాప్. ఎదురుగా అంద మైన భవనాలు, ఉద్యానవనాలు. సినిమాలో చూసిన స్వర్గంలా ఉంది. నమ్మలేకపోతున్నాడు ప్రతాప్ తాను ఎక్కడున్నాడో! ఒక పరిచారకుడు కనిపిస్తే అడిగాడు తాను ఎక్కడున్నాడని. ఇది స్వర్గలోకం అన్నాడు ఆ పరిచారకుడు. అప్పుడుగానీ నమ్మలేదు తాను నిజం గానే స్వర్గంలో ఉన్నాడని. మెల్లిగా తన ఆలోచనలు ఒకరోజు వెనుకకి వెళ్లాయి. అంటే తాను కరోనా బాధితుని అంత్యక్రియలకు వెళ్లి కరోనా బారినపడి మరణిస్తే, తాను చేసిన పుణ్యకార్యాల వలన ఇప్పుడు స్వర్గప్రాప్తి జరిగింది అన్నమాట అనుకున్నాడు. మరి తనతోపాటు ఆ మినిస్టర్ కూడా ఉండాలి కదా అని చుట్టుపక్కల తిరిగి చూసాడు, ఎక్కడ మినిస్టర్ జాడ కనపడలేదు. తాను నరకానికి పోయుంటాడు, అన్నీ పాపపుపనులే కదా చేసినవి అనుకుని, తన అదృష్టానికి మనసులోనే సంతోషపడ్డాడు.

చుట్టూ చూసాడు ఎక్కడన్నా రంభ, ఊర్వశి, తిలోత్తమలు కనిపిస్తారేమో అని. కానీ ఎక్కడా కనపడ లేదు. అదే విషయం ఆ పరిచారకుని అడిగాడు. ఆ అవకాశం అందరికీరాదు, కొద్దిమందికి మాత్రమే, అదీ చేసిన పుణ్యాలకు వచ్చిన పాయింట్స్ ప్రకారం ఉంటుందని తెలిపాడు.

ఒక్కసారయినా వాళ్లను చూడాలని మనసు ఉవ్విళ్లూరుతుంది. స్వర్గంలో ఉన్నాననే సంతోషంలో చనిపోయినాననే బాధ మరిచాడు కొద్దిసేపు. ఇంతలో స్వర్గలోకాధిపతి ఇంద్రుడి నుండి పిలుపు వచ్చింది ప్రతాప్‌కి. భయంభయంగా లోపలికి వెళ్లాడు. అప్పుడు గానీ గుర్తుకురాలేదు తాను భార్యాపిల్లలని అనాథ లను చేసి వచ్చినట్టు. అప్పుడుగానీ ఆ బాధ గుర్తుకు రాలేదు.

“సార్, నేను ఎన్నో పుణ్యకార్యాలు చేసాను, ఎందరికో సహాయం చేసాను. ఏ పాపం చేయలేదు, నన్ను ఎందుకు సార్ ఇంత తొందరగా తీసుకొచ్చారు? ఇంకా నేను చేయాల్సిన చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయ్. దయచేసి నన్ను పంపించెయ్యండి సార్,” ప్రాధేయపడ్డాడు వినయంగా ఇంద్రుడిని.

“ఏమయ్యా ప్రతాప్. మీ అందరితో ఇదే ప్రాబ్లమ్ అయ్యా. అందరూ అనుకుంటారు అన్ని మంచి పనులే చేస్తున్నాము అని. ఒక్కసారి విను, నీ దగ్గర సహాయం పొందినవాళ్లు ఏమనుకుంటున్నారో!” అని పక్కనే ఉన్న ఎల్సీడీ తెరవైపు చూడమన్నాడు.

“వాణ్ణి నమ్మి మోసపోయిన బాస్, పదివేలతో అయ్యే పనికి వాడు లక్ష రూపాయలు దొబ్బిండు. అన్యాయం చేసి సంపాదిస్తే పెయ్యికి ఇముడు తాయా? ఇగో గిట్లనే నడిమంత్రపు సావు సస్తారు,” అని తనతో సహాయం పొందిన ఒక మనిషి తాలూకు

మాటలు తన శవం పక్కన నిల్చుని మాట్లాడు తున్నారు.

తను ఎంతో కష్టపడి, మంత్రిగారితో బేరం కుదుర్చుకుని వాడికి మంచి ఉద్యోగం ఇప్పిస్తే చివరకు తాను చనిపోతే కనీసం సానుభూతి ప్రకటిం చడంపోయి తనను ఇంత దారుణంగా అవమా నించడం తట్టుకోలేకపోయాడు ప్రతాప్.

"అంతేకాదు, నీవు ఒకరికి సహాయం చేస్తున్నావు అనుకున్నావు కానీ, ఆ ఉద్యోగం రావాల్సిన అన్ని అర్హతలు ఉన్న మనిషికి అన్యాయం చేసావు. వాళ్ల మాటలు కూడా విను," అన్నాడు ఇంద్రుడు.

"బాగయ్యింది, నా ఉసురు ఉట్టిగే పోతుందా? ఇలాగే కుక్కసావు సస్తారు," ఇంకా ఏదో అనబోతుంటే ఎల్సీడీ తెరవైపు చూడలేకపోయాడు ప్రతాప్.

"క్షమించండి స్వామీ, ఒకరికి సహాయం చేస్తు న్నాను అనుకున్నాను కానీ ఇంకొకరికి అన్యాయం చేస్తున్నాను అని గ్రహించలేకపోయాను," అన్నాడు వినయంగా.

"ఇలా చూపాలనుకుంటే ఇంకా చాలా ఉన్నాయి, నీవు నరకానికి పోవాల్సినవాడివి. కానీ చివరిగా చేసిన ఒకేఒక్క మంచిపని, కొడుకులు పట్టించుకోని ఆ తండ్రి పార్థివశరీరానికి దగ్గరుండి అంత్యక్రియలు చేయడంవల్ల ఈరోజు నువ్వు స్వర్గంలో ఉన్నావు," అన్నాడు ఇంద్రుడు.

జీవితంలో చేసిన ఆ మంచిపని ఇంత గొప్ప దని తెలుసుకుని చాలా సంతోషించాడు ప్రతాప్. ఆ పని చేయించిన మినిష్టర్ని ముందు తిట్టుకున్నా, ఇప్పుడు అసలు విషయం తెలిసి మనసులోనే ధన్య వాదాలు చెప్పుకున్నాడు.

"సార్, నా తప్పు తెలుసుకున్నాను, దయచేసి నన్ను పంపించెయ్యండి సార్. చూసారు కదా నా పిల్లలు, భార్య ఎలా ఏడుస్తున్నారో!" ఆవు పులి కథలో ఆవు, పులిని వేడుకున్నట్టు ముఖం దీనంగా పెట్టి అడిగాడు ప్రతాప్.


"ఇక్కడికి వచ్చినవాళ్లు తిరిగి వెళ్లే ఛాన్సేలేదు, కాకపోతే నీవు ఇంతగా ప్రాధేయపడుతున్నావు కాబట్టి నీకు పునర్జన్మ, అదీ మానవజన్మ కల్గిస్తాను," ప్రతాప్ ముఖం చూసి జాలిపడి ఒక వరం ఇచ్చాడు ఇంద్రుడు.

"కానీ స్వామీ, యమగోలలో ఎన్టీఆర్, యమ దొంగలో జూనియర్ ఎన్టీఆర్ మళ్లీ భూలోకంలోకి వెళ్లారు కదా స్వామీ?" అమాయకంగా ముఖంపెట్టి, ఇంద్రుడిని భళే చిక్కుల్లో పెట్టానని తన జ్ఞానానికి లోలోపల మురిసిపోయాడు.

"అనుకున్నాను, నీవిలాంటి లాజిక్ ఏదో తీస్తా వని! వాళ్లు తిరిగి వెళ్లింది నరకం నుండి స్వర్గం నుండి కాదు. అయినా ఈ మధ్య నరకం రూల్స్ కూడా అన్నీ మార్చేశాము, ఇప్పుడు అలాంటి ఛాన్సేలేదు!" అన్నాడు ఇంద్రుడు.

"క్షమించండి స్వామీ, అజ్ఞానిని." సార్ నుండి స్వామికి వచ్చాడు, ఇంద్రుడిని ఇంప్రెస్ చేయడానికి ఏదో సినిమాలో విన్న డైలాగులని అలాగే అప్ప చెప్పాడు ప్రతాప్.

ఇదే అవకాశం అని, "స్వామీ, ఇక్కడ రంభ, ఊర్వశి, తిలోత్తమలు ఉంటారని విన్నాను, ఎక్కడా కనపడరేమి స్వామీ," కొంత ధైర్యం తెచ్చుకొని సందేహం వెలి బుచ్చాడు ప్రతాప్.



వెంటనే ఇంద్రుడు తన దగ్గరున్న చిట్టా పుస్తకం తీసి పేజీలు అటూ ఇటూ తిప్పి, "లాభంలేదు ప్రతాప్. నీవు చేసుకున్న పుణ్యం విలువ కేవలం 200 పాయింట్లు, కనీసం 1000 పాయింట్లు ఉంటే ఒక షోలో నేలక్లాసులో కూర్చుని చూసే అవకాశం ఉండేది," అన్నాడు.

చాలా నిరాశకు గురయ్యాడు ప్రతాప్. ముఖం చాలా విచారంగా పెట్టుకుని కూర్చున్నాడు ప్రతాప్.

"నిన్ను చూస్తుంటే ఎందుకో జాలేస్తుంది ప్రతాప్. సరే నీకు అవకాశం దక్కకపోయినా, నా స్పెషల్ పవర్స్ ఉపయోగించి నీకు ఒక మంచి ఆఫర్ ఇస్తున్నాను. నీకు పునర్జన్మ కల్గిస్తాను. ఇచ్చేముందు, నాలుగు ఛాన్సులు ఇస్తాను. ఎవరింట్లో పుట్టాలో నిర్ణయించుకో! వాళ్లింట్లో పుడితే నీ జీవితం ఎలా ఉంటుందో నీకు ముందే పరిచయం చేస్తాను. అది నచ్చితే నీ పునర్జన్మ వాళ్లింట్లో ఉంటుంది. ఒక అవకాశం పోయిన తర్వాత తిరిగి ఆ ఛాన్సురాదు. నాలుగు అవకాశాలలో ఏ ఒక్కటీ నిర్ణయించుకోలేదో, ఆ తర్వాత నీ పునర్జన్మ ఎక్కడ ఎలా రాసిపెట్టుందో నాకు కూడా తెలియదు," అన్నాడు 'మీలో ఎవరు కోటీశ్వరుడు' లో నాగార్జునలా ఇంద్రుడు.

"సరే స్వామీ," అన్నాడు ఒప్పుకోలుగా ప్రతాప్ చచ్చినట్టు. ఒప్పుకోకుండా చేసే ఇంకే అవకాశం లేదు కాబట్టి.

"సరే అయితే చూడు, నీ పుట్టుక ఎలా ఉంటుందో," అని ప్రతాప్‌కి తాను పుట్టబోయే ఇంటి పరిసరాలు, ఆ ఇంటి సభ్యులని, పుట్టుక ఎలా జరగబోతుందో అన్ని కళ్లకు కట్టినట్టు చూపిస్తున్నాడు ఎల్సిడీ స్రీన్ పై. సినిమా చూసినట్టు చూస్తున్నాడు ప్రతాప్. ఆ ఇంటి యజమాని చూడబోతే పెద్ద పేరున్న వ్యక్తిలా కనపడుతున్నాడు, బాగా డబ్బున్న ఆసామి అని తెలుస్తుంది. నౌకర్లకు తక్కువేమీ లేదు. ప్రజలందరూ బాగా గౌరవిస్తున్నారు. పోయి పోయి గారెలబుట్టలో పడ్డట్టు తన సంతోషానికి అవధులు లేవు. ఆయన భార్య ఏ సమయాన అయినా బిడ్డకు జన్మనిచ్చేందుకు పురిటి నొప్పులు పడుతుంది. పెద్దమనిషి హాస్పిటల్ బయట ఆదుర్దాగా పచార్లు చేస్తున్నాడు. ఇంతవరకు బాగానే ఉంది, అంతలో లోపలి నుండి పిలుపు వచ్చింది బాబుని చూడమని. ప్రతాప్ కూడా ఆదుర్దాగా చూస్తున్నాడు తను పుట్టిన పసిగుడ్డులా ఉంటే ఎలా ఉంటానో అనే ఉత్కంఠతో. లోపలికి వెళ్లి తన కొడుకును చూసిన ఆ తండ్రి తీవ్ర దుఃఖానికి లోనయ్యాడు, కారణం ఆ పసిగుడ్డుకి ఈ ప్రపంచాన్ని చూడడానికి కళ్లు లేవు. ఒక్కసారి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాడు ప్రతాప్.

వెంటనే ఇంద్రుడివైపు తిరిగి, "స్వామీ కళ్లు లేని బ్రతుకు నాకు వద్దు. ఇంకేదయినా చూపండి," అన్నాడు చాలా కంగారుగా. 'పొతేపోయింది వెదవ జన్మ, ఇంకా మూడు అవకాశాలు ఉన్నాయి కదా,' అనుకున్నాడు మనసులో.

"చూడు ప్రతాప్, ఈ అవకాశం మళ్లీ నీకు కావాలన్నా రాదు. బాగా ఆలోచించుకో," అన్నాడు ఇంద్రుడు.

"అయ్యో స్వామీ, అంత ధనముండి కళ్లు లేకుండా పుట్టి నేనేమీ చేయాలి? వద్దు స్వామీ ఆ జన్మవద్దు," అన్నాడు ఇంకేమాత్రం ఆలోచించకుండా.

"సరే నీ ఇష్టం. ఇప్పుడు నీ రెండవ అవకాశం, చూసుకో," అన్నాడు ఇంద్రుడు.

ఎల్సీడీ స్క్రీన్ చూస్తున్నాడు ప్రతాప్.

అది ఒక మామూలు ఇల్లు, మరీ పెద్దగా లేదు, మరీ చిన్నగా లేదు. నలుగురు సంతానం. ఎవరెవరో వచ్చి ఏదో సహాయం తీసుకుంటున్నారు. వచ్చిన వాళ్లందరికీ అన్ని సపర్యలు చేస్తున్నారు, కొందరికి భోజనాలు కూడా పెడుతున్నారు. ప్రతిగా వాళ్లు ఏది ఇచ్చినా తీసుకోవడంలేదు. ఊరిలో మంచిపేరు, విద్యాబుద్ధులు తెలిసిన తల్లితండ్రులుగా కనిపిస్తున్నారు అనుకున్నాడు ప్రతాప్. కానీ ఇంకొంచెం ఇంట్లో లోపలికి వెళ్లి చూస్తే పిల్లలు ఆకలితో అలమటిస్తున్నారు, తల్లి ఏదో సర్దిచెపుతూ, మంచినీళ్లతో సరిపెట్టింది. మరీ స్వంత పిల్లలకి సరైన తిండి పెట్టే పరిస్థితిలో లేరు, కానీ అతిథులకు మాత్రం అన్ని సపర్యలు చేయడం ప్రతాప్ జీర్ణించుకోలేకపోయాడు.

మరీ ఈకాలంలో కూడా ఇలాంటి  తల్లితండ్రులు ఉంటారా అని విస్మయానికి గురయ్యి ఇది కూడా తనకు సరిపోయే జన్మ కాదు అని తిరస్కరించాడు.

రెండవ అవకాశం కూడా తిరస్కరించడంతో మూడవ కుటుంబం చూపాడు ఇంద్రుడు.

మంచి ఇల్లు, మంచి సంపాదన ఉన్న తల్లి తండ్రులు. ఇద్దరూ బాగా చదువుకున్నవాళ్లలాగే కన పడుతున్నారు, పిల్లలని కూడా చదివిస్తున్నారు. ఇదేదో చూడపోతే  చాలా బాగుంది అనుకున్నాడు. ఇంట్లో గోడలకు వ్రేలాడుతున్న పటాలను చూసాడు. అంబే ద్కర్, పూలే, బాబూ జగ్జీవన్‌రామ్‌లాంటి ప్రముఖుల ఫోటోలు చూసాడు. ఆ పక్కనే ఇంకొక యువకుని ఫోటోకి పూలదండ వేసింది. అది ఒక దళిత కుటుంబం అని, ఎవరో చేసిన దాడిలో వారి కుమారుడు ప్రాణాలు కోల్పోయాడని చెప్పాడు ఇంద్రుడు. విషయం విని చాలా భయపడ్డాడు ప్రతాప్. ఇంకా చాలాచోట్ల దళితులపై దాడులు, దమన కాండలు, కారంచేడు, పదిరికుప్పం హత్యాకాండలు మదిలో మెదిలాయి.

"వద్దు స్వామీ వద్దు! దళితుల ప్రాణాలకు ఇంకా రక్షణలేదు ఈ దేశంలో. ఇంకొక అవకాశం ఉంది కదా, అది కూడా చూపండి," అన్నాడు కొంత భయంగా.

"సరే, చివరి అవకాశం. ఇది నీవు ఒప్పుకొని తీరాలి, లేదంటే నీకు నేనిచ్చే ఏ జన్మమైన తీసుకోవా ల్సిందే, చూడు," అని నాల్గవది, చివరిది అయిన ఆ అవకాశం ఎలా ఉంటుందో చూపుతున్నాడు ఇంద్రుడు.

ఆ కుటుంబంలో తల్లితండ్రులు మంచి సంస్కారం కల్గినట్టే ఉన్నారు, ఇంట్లో అన్ని వస్తువులు చాలా పొందికగా, అందంగా అమర్చి ఉన్నాయి. మంచి విద్యాబుద్ధులు కల్గి పిల్లలకి కూడా మంచి విద్యాబుద్ధలు చెప్పించే స్తోమత కల్గి ఉన్నట్టు తెలుస్తుంది.  చాలాసేపు అన్ని దిక్కులా పరిశీలనగా చూసాడు ప్రతాప్.

'ఇదేదో బాగున్నట్టుంది, చివరి వరకూ ఆగింది మంచిదయింది. ఇంత కన్నా నాకు అవకాశం కూడా లేదు కదా,' అని తన తెలివికి మనసులో చాలా సంతోషపడ్డాడు ప్రతాప్.

విషయం గ్రహించాడు ఇంద్రుడు, ఇక్కడ దాగి ఉన్న ఒక సత్యాన్ని ఇంకా చెప్పలేదు.

"ప్రతాప్," అని పిలిచాడు.

"స్వామీ," అన్నాడు ప్రతాప్ .

"అన్నీ బాగున్నాయి కదా ఇక్కడ...?"

"అవును స్వామీ."

"కానీ,  నీకు కనపడని ఒక విషయం చెప్పాలి."

అంతా బాగుంది, ఈ అవకాశం ఫైనల్ చేద్దా మనుకునేలోగా, మరేదో తిరకాసు ఉందని తెలిసి కొంత నిరాశకు లోనయ్యాడు ప్రతాప్.

"చెప్పండి స్వామీ ఆ విషయం ఏంటో," అన్నాడు దీనంగా

"మంచి విద్యాబుద్ధులు తెప్పించే తల్లి తండ్రులు, కానీ... అబ్బాయిగా పుట్టి ఆ తర్వాత కొంత కాలానికి అమ్మాయిగా మారిపోతావు. అంటే ఈ జన్మలో నీవు ఒక ట్రాన్స్‌జెండర్," అసలు విషయం చెప్పాడు ఇంద్రుడు.

"స్వామీ!" అన్నాడు ఒక కఠోరమైన వినరాని విషయం విన్నట్టు చెవులు మూసుకుంటూ!

"అవును ప్రతాప్, నీవు విన్నది నిజమే! నీకు రెండు నిమిషాల సమయం, ఒప్పుకుంటే నీకు నీ దేశం లోనే ఆ జన్మ దక్కుతుంది, ఆలోచించుకో! టైం స్టార్ట్ నౌ," అన్నాడు ఇంద్రుడు.

తన గుండె లబ్‌డబ్ శబ్దం, టైమర్ స్టార్ట్ అయి నట్టు తనకే వినిపిస్తుంది స్పష్టంగా.

కుడితిలో పడ్డ ఎలుక పరిస్థితి అయింది ప్రతాప్‌కి. 'ఛా, అనవసరంగా వదులుకున్నాను అన్ని మంచి అవకాశాలు! ఏ ఒక్క ఛాన్సు తీసుకున్నా సమా జంలో గౌరవంగా బ్రతికేవాణ్ణి. ఇప్పుడు పోయిపోయి ఆడామగా కాకుండా పుట్టాలా? సంఘంలో నా పరపతి ఏమి కావాలి? నేను ఎలా బతకాలి?' ఏవేవో ఆలోచి స్తున్నాడు ప్రతాప్. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టు అయ్యింది పరిస్థితి. సమయం మించి పోతుంది. ప్రతాప్ ఎటూ తేల్చుకోలేకపోతున్నాడు.

కొంచెం ధైర్యం తెచ్చుకుని, "స్వామీ, ఒక్కసారి ఈ దీనుడిపై కనికరించి ఇదొక్కటి కాకుండా ఆ మూడిట్లో ఏదో ఒక వరం ఇవ్వండి స్వామీ, ఏదైనా సరే మీ ఇష్టం," అని కాళ్లావేళ్లా పడ్డాడు ప్రతాప్.

మనిషి ఆశలు, అవకాశవాదం పరిస్థితిని బట్టి ఎలా మారుతాయో స్పష్టంగా తెలిసిపోతుంది ఈ ఒక్క విషయంతో.


"ఐ అయాం సారీ... ప్రతాప్! ముందే మా రూల్స్ అన్నీ చెప్పాను. ఇప్పుడు ఎట్టి పరిస్థితిలోనూ మా రూల్స్ మారవు. నీకిచ్చిన ఆ నాలుగు అవకాశాలు అన్నీ నీవు సమాజంలో రోజూ చూసినవే. వారూ నీతో పాటు సమాజంలో బ్రతుకుతున్నవారే! వారిలో నీవూ ఒకడివిగా కాబోతున్నప్పుడు ఆ జన్మ నీకు నచ్చలేదు. దూరపుకొండలు నునుపులాగా, ఇచ్చిన అవకాశాలు వదులుకొని, రాబోయే అవకాశాల వైపు చూసి, చివరి అవకాశం నచ్చనప్పుడు ముందు తిరస్కరించినవన్నీ నచ్చాయి.

"అయినా కాళ్లు పోయినవాళ్లు, చేతులు పోయినవాళ్లు, కళ్లు పోయినవాళ్లు ఎన్ని రంగాల్లో అత్యున్నత స్థాయిలో ఉన్నారు? ప్రపంచంతో అన్ని అవయవాలు చక్కగా ఉన్నవాళ్లతో పోటీపడి నెగ్గు కొస్తున్నారు. బ్రెయిలీలాంటి వాడు ఒక లిపిని తయారు చేసి, మేమెవరికన్నా తక్కువ కాదు అని, మేము చదవగలం అని నిర్పూపించాడు. నీకు తెలియంది కాదు, కానీ అన్ని సుఖాలకు అలవాటు పడ్డ నీవు ఎట్టి పరిస్థితిలో కష్టపడ కూడదు. అన్నీ వడ్డించిన విస్తరిలాంటి జీవితం కావాలంటే ఎలా ప్రతాప్?

"ఇక రెండవది, మంచి విద్యా బుద్ధులు నేర్పిన కుటుంబం, అని సంతోషించావుకానీ పేద కుటుంబం అంటే వెనుకకుపోయావు. అన్ని సంపదలకన్నా విద్యాసంపద గొప్పది అని నేర్చుకున్నావు కదా! పుట్టడం మాత్రమే పేదవానిగా అన్నాను కానీ, పుట్టిన తర్వాత నీ విద్యాబుద్ధులతో ధనం సంపాదించే అర్హత లుండి కూడా, పుట్టడంతోనే డబ్బులతోనే పుట్టాలనే అత్యాశ కదా! నీ విద్యాబుద్ధుల మీద నీకు నమ్మకం లేదు, ఎవరో సంపాదించి ఇస్తే తిని తిరగాలనే కోరిక.

"ఇక మూడవది, పుట్టడం మంచి ధనిక కుటుంబం, కానీ దళితులు అంటే చిన్నచూపు. దళిత కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసే స్థాయికి ఎదగలేదా? దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి కాలేదా? బాబూ జగ్జీవన్‌రామ్ కేంద్ర స్థాయిలో ఉపప్రధానిగాకాక, ఇంకా ఎన్నో మంత్రి పదవులు పొందలేదా? ఒక పూలే, ఒక శివసాగర్... ఒక మాయావతి ఇలా చెప్పుకుంటూపోతే ఎందరో ఈ రోజు అతున్నతస్థాయిలో లేరా? ఎన్నో అవమానాలను దిగమింగి వాళ్లందరూ వారివారి శక్తి సామర్థ్యాలతో, ఈ సమాజంలో తలెత్తుకుని తిరిగే స్థాయికి ఎదగడం నీకు తెలుసుకదా?

"ఇక చివరిది, ట్రాన్స్‌జెండర్. వాళ్లు అందరిలాగే పుట్టి, ఏవో జన్యులోపాలవల్ల అలా మారిపోవాల్సి వస్తుంది. వాళ్లూ మనుషులే కదా? వాళ్లకూ మనసు, హృదయం ఉన్నాయి కదా? ఇక్కడ మేము సృష్టిం



చింది కేవలం ఆడ, మగ. కానీ ఈ కులం, మతం, జాతి, ప్రాంతీయతత్త్వం ఇవన్నీ మీ మనుషులు సృష్టించుకున్నవే! ఇంకా మీ మనుషులు మా బ్రహ్మ కన్నా ఒకడుగు ముందుకేసి మూడవ జెండర్‌ని కూడా సృష్టించుకున్నారు. నాజ్ జోషి మొట్టమొదట ట్రాన్స్ జెండర్‌గా మారటమే కాకుండా, మిస్ వరల్డ్ డైవర్సిటీ పోటీలో ప్రపంచ అందగత్తెగా గెలిచి ఎందరికో స్ఫూర్తి దాయకం అయ్యింది. హర్షిణి ట్రాన్సజెండర్‌గా మారి మిస్ ఇండియా అయ్యింది. తమన్నా సింహాద్రి బిగ్ బాస్ షోలో కూడా పాల్గొంది. ఇంకా ఎందరో ట్రాన్స్ జెండర్లు సమాజంలో గౌరవంగా తలెత్తుకొని బ్రతుకు తున్నారు. నీకు మానవజన్మ కావాలి అన్నావు, అన్నీ నువ్వు కోరుకున్నట్టు కావాలంటావు. ఈ విశ్వంలో మనిషిజన్మ అత్యంత ఉన్నతమైనది, ఆలోచించడానికి మెదడుంది, ఎలా బ్రతకాలన్నా పూర్తి స్వేచ్ఛ ఉంది, పట్టుదల ఉంటే ఎన్నో సాధించవచ్చు!"

టైం అయిపోతుంది, కొన్ని సెకండ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ట్రాన్స్‌జెండర్‌లా పుట్టడం ఇష్టం లేదు ప్రతాప్‌కి. ఇంద్రుడు కరుణించి ఇంకేదో ఇవ్వక పోడా చివరికి అన్నట్టు దీనంగా చూస్తున్నాడు.

చివరి హెచ్చరిక చేసాడు ఇంద్రుడు. "నా చేతిలో ఏమీలేదు ప్రతాప్, కొన్ని క్షణాలే మిగిలి ఉన్నాయి," అన్నాడు.

ప్రతాప్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నాడు.

"నీకిచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని కూడా వినియో గించుకోలేకపోయావు. టైం ఈజ్ అప్," అన్నాడు- 'ఖేల్ కతం, దుఖాన్ బంద్' అన్నట్టు.

ఆ మరుక్షణమే ఏదో దేశంలో ఒక చిన్న హాస్పి టల్‌లో కేర్, కేర్‌మని ఏడుస్తూ జన్మించాడు ప్రతాప్. ప్రపంచంతో సంబంధంలేని దేశం. రోజూ వందల మంది దేశం నుండి పారిపోవడానికి ప్రయత్నిస్తూ సైనికుల తూటాలకి బలయ్యిపోయే దేశం. ఫొటోకు దండం పెట్టకపోవడమనే నేరానికి కళ్లు పీకేసే దేశం. ప్రభుత్వ అనుమతి లేకుండా పక్క గ్రామానికి పోయి నందున కాళ్లు తీసేసే దేశం. చిన్నచిన్న పొరబాట్లకే ఎన్నో భయంకర శిక్షలు. అంటే ఎవ్వరికీ ఎలాంటి స్వేచ్ఛలేని దేశం.

చుట్టూ చూస్తున్నాడు అప్పుడే పుట్టిన పసిగుడ్డు ప్రతాప్. ఎప్పుడూ చూడని దేశం, ఎప్పుడూ వినని మాటలు. ఏ గోడపై చూసినా ఆర్మీ దుస్తులతో ఉన్న ఇద్దరి ఫొటోలు ఉన్నాయి. ఒక ముసలాయన, ఇంకొక యువకుడు. ఆ ముసలాయన ఒకప్పటి ఆ దేశ సైన్యా ధ్యక్షుడు, ఆ యువకుడు ప్రస్తుత దేశ సైనికాధ్యక్షుడు. ఎక్కడ చూసినా, ఎవరింట్లో చూసినా వారిద్దరి ఫొటోలు మాత్రమే. అక్కడ నడుస్తున్నవారు కనపడ్డ ఫొటోకల్లా మొక్కుతో నడుస్తున్నారు. ఒకపక్క ఎవరివో కళ్లు పీకేస్తున్నారు సైనికులు, ఎందుకంటే ఆయన ఈ రోజు ఫొటోను చూసి మొక్కకపోవడమే తప్పు. ఒక నర్సుని సైనికులు బరబరా లాక్కుపోతున్నారు, ఆమె చేసిన తప్పు ఆరోజు న్యూస్‌పేపర్లో వచ్చిన ఆ సైనికా ధ్యక్షుని ఫొటోను చూస్తూ పేషంట్ వైపు వెళ్లింది, కానీ మొక్కడం మరచిపోయింది.

కొద్దిసేపట్లోనే అర్థమయ్యింది ప్రతాప్‌కి తాను ఉన్నది నార్త్ కొరియా అనే క్రూర సైనిక పాలనలో ప్రపంచానికి సంబంధం లేకుండా ప్రతిరోజూ ప్రజలం దరూ చస్తూ బ్రతుకుతున్న దేశమని. బహిరంగ ప్రదేశా లలో అమలుచేస్తున్న భయంకరమైన శిక్షలు చూస్తూ తట్టుకోలేకపోతున్నాడు ప్రతాప్. ఇప్పుడు తన తప్పు తెలుసుకున్నాడు. తన సమాజంలో తనతోపాటు బ్రతుకుతున్న ఎందరినో చిన్నచూపు చూసినందుకు తగిన శిక్ష అనుభవించబోతున్నాడు. కులమని, మత మని, పేద అని, గొప్ప అనీ ఏవో వంకలు పెట్టి అన్ని అవకాశాలు వదులుకున్నాను, కానీ అందరూ మనుషులే, అందరికీ మనసుంది, హృదయం ఉంది అనే విషయం మరిచి తిరస్కరించినందుకు తనలో తానే సిగ్గుపడ్డాడు. ఇప్పుడు అందరిపై గౌరవం పెరిగింది, మరో జన్మ అంటూ ఉంటే అందరినీ గౌరవంగా చూడాలనుకున్నాడు. మనిషి ఎలా పుట్టాడ నేది తన చేతిలో లేకపోవచ్చు, కానీ ఎలా జీవించాడు అనేది మాత్రం పూర్తిగా అతని లేదా ఆమె బాధ్యత. అంతకంటే ఎక్కువ, ఎవరికయినా ఏదయినా చేసే

స్వేచ్ఛ ఉంది. మనిషికి డబ్బు, కులం, మతం, ఆకలి, దప్పులకన్నా చాలా ముఖ్యం స్వేచ్ఛ. అదే లేనప్పుడు నీకు ఏదీ గురుతుకు రాదు. ఇప్పుడు నాకు నేనుగా బ్రతికే స్వేచ్ఛ ఉంటే చాలు, గౌరవం, చదువు, డబ్బు, పలుకుబడి అన్నీ నేను కష్టపడి సాధించుకుంటాను. స్వామీ... నన్ను ఇక్కడి నుండి తీసుకుపో! ఈ నరకం లో ఉండలేను అంటూ ఇంద్రుడికి అర్థమయ్యేట్టు పసిపాపలా కేర్ కేర్‌మని ఏడుస్తున్నాడు ప్రతాప్.

*

బెడ్రూమ్‌లో నుండి పసిపాప ఏడుపు వినిపించి, పరుగు పరుగున పరుగెత్తుకొచ్చింది కిచెన్‌లో వంట పని చేస్తున్న ప్రతాప్ భార్య. భర్త పసిపిల్లాడిగా ఏడ్వడం చూసి కంగారుపడి తట్టిలేపింది, మంచినిద్రలో ఉన్న ప్రతాప్‌ని.

"ఏమండీ? ఎందుకలా ఏడుస్తున్నారు? ఏమయ్యింది? ఏమన్నా కలకానీ వచ్చిందా?" అంది ఆదుర్దాగా ప్రతాప్ భార్య.

చాలా కంగారుగా కళ్లు తెరచి నేను చూస్తుంది నిజమేనా అని తన కళ్లను తానే నమ్మలేకపోయాడు. ఎదురుగా భార్య, తన మంచంపైనే నిదరపోయి లేచాడు. తాను ఇంద్రుడిని కలిసింది, నార్త్ కొరియాలో పుట్టింది అంతా కల అన్నమాట అనుకున్నాడు. వెంటనే భార్యని ప్రేమగా హత్తుకున్నాడు. తన జీవితం తనకు వచ్చినందుకు తన సంతోషానికి హద్దులేదు. ప్రతి చిన్న అవసరానికి భార్యని సాధించుకునే ప్రతాప్, ఎప్పుడూ ప్రేమగా దగ్గరికి తీసుకుంది లేదు. చాలా ఆశ్చరంగా ఉంది ఆమెకి.


జరిగిందంతా ఒకసారి కళ్ల ముందు మెదిలింది. తను జీవిస్తున్న జీవితం ఎంత గొప్పదో అర్థమయ్యింది, తనతోపాటు సమాజంలో బ్రతుకుతున్న ప్రతి ఒక్కరి విలువేంటో బాగా తెలిసొచ్చింది. తనకున్న స్వేచ్ఛ గొప్పదనం ఏమిటో బాగా తెలిసివచ్చింది. వడ్డించిన విస్తరి కోసం ఆశపడటం తప్పు అని తెలుసుకొని కష్టపడి పనిచేయడంలో ఉన్న తృప్తి గురించి కలలు కంటూ ఒక కొత్త జీవితాన్ని ఊహిస్తూ లేచి కూర్చున్నాడు ప్రతాప్.

"ఏమండీ, ఇదుగో బ్రష్, పేస్టు," అని బెడ్డు దగ్గరికి తెచ్చింది భార్య, వినయంగా ప్రతిరోజూలాగే.

నార్త్ కొరియాలో చిన్న చిన్న నేరాలకి , నడిరోడ్డు మీద అమలుచేస్తున్న కఠినమైన శిక్షలు గుర్తుకు వచ్చాయి. అయినదానికి, లేనిదానికి భార్యని ఎలా సాధించుకునేవాడో గుర్తుకువచ్చి సిగ్గుపడ్డాడు.

వెంటనే జడుసుకొని, "సరోజా, ఇప్పటినుండి నా పనులన్నీ నేనే చేసుకుంటాను, నాకోసం నీ సమయం వెచ్చించాల్సిన అవసరంలేదు," అని ఏదైనా ఇంటినుండే ప్రారంభించాలని జ్ఞానం వచ్చి లేచి వెళ్లాడు ప్రతాప్ ఒక కొత్త జీవితం వైపు.

ప్రతాప్ వెళ్లిన వైపే హాయిగా, తృప్తిగా చూస్తుంది సరోజ, కొత్తగా భర్తలో వచ్చిన మార్పుని స్వాగతిస్తూ!



* సారధి మోటమర్రి


# డా. ఊటుకూరి వెంకట సత్యనారాయణ

## ఖండాంతరాల నుండి తెలుగు చలనచిత్ర సీమకు అందించిన ఎనలేని సేవలు

ప్రకాశం జిల్లా వేటపాలెంలో 1937లో జన్మించిన శ్రీ ఊటుకూరి వెంకట సత్యనారాయణగారు, 1960వ సంవత్సరములో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి మైనింగ్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులై, అక్కడనే అధ్యాపక వృత్తిలోకి అడుగిడి, 1966లో అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎస్. పట్టా అందుకున్నారు. ఆ తదుపరి 1970లో UNSW వారి Broken Hill విభాగంలో మైనింగ్ అధ్యాపకునిగా అవకాశం రాగా ఆస్ట్రేలియాకు వలస వచ్చారు. 1983లో ఆయన ఖచ్చితంగా సిడ్నీకి రావడం జరిగింది. వృత్తిలో కొనసాగుతూ, 1992లో సెంట్రల్ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పోలండ్ వారి నుండి పిహెచ్.డి. పట్టాను పొందారు. మైన్ వెంటిలేషన్, రాక్ మెకానిక్స్, రాక్ బ్లాస్టింగ్ అనేవాటిలో ఆయన విశిష్ట పరిశోధన చేశారు. సుమారు వందకు పైగా సాంకేతిక వ్యాసాలు ప్రముఖ మైనింగ్ జర్నల్స్‌లో ప్రచురించారు. తన పరిజ్ఞానాన్ని సంకలనపరుస్తూ అనేక పుస్తకాలు వెలువరించారు (ఉదాహరణకు, Cambridge University Press వారు ప్రచురించిన 'Environmental Engineering in Mines'). వృత్తి నుండి పదవీ విరమణ చేసిన తరువాత తనకు ఇష్టమైన సినీ వ్యాసంగంలో అవిరళ కృషిచేస్తూ వచ్చారు. ఈ ప్రస్థానంలో ఆయన సుమారు 5 వేలకు పైగా తెలుగు చలనచిత్రాలు, 32 వేలు పైబడి పాటలు మరియు వాటికి సంబంధించిన అనేక పుస్తకాలు, విషయాలు సేకరించి, క్రోడీకరించి, ఆ వివరాలను విశ్లేషించి, 1932-2000 సంవత్సరాల మధ్య వచ్చిన సినిమాల, పాటల సమగ్ర నిఘంటువులు, అనుబంధ పుస్తకాలు వెలువరించారు. ఆ పుస్తకాల గురించి, వాటి విశిష్టత గురించి పాఠకులకు తెలియచేసే చిన్న ప్రయత్నం, ఈ వ్యాసం.

### తెలుగు చలనచిత్ర గీతకోశం - పరిచయం

సంగీతం రాగానుభవాన్ని ఇస్తుంది, సాహిత్యం శబ్దానుభవాన్ని ఇస్తుంది. సంగీతాన్ని, సాహిత్యాన్ని సమపాళ్లతో సృష్టించిన పాట- రాగానుభవాన్ని, శబ్దాను






భవాన్ని దాటి మనకు రసానుభవాన్ని ఇస్తుంది. మనకు తెలియకుండానే మనం పాటకు ముందడుగు వేస్తాం- అందుచేతనే!

సాధారణంగా మనం పాట పాడిన గాయకుడికో, గాయనీమణికో ఇచ్చినంత గుర్తింపు- ఆ పాటను సృజించిన రచయితకు, సంగీత దర్శకునికి ఇవ్వ లేదేమో! మరింత ముఖ్యంగా రచయితలకు! ఒక అద్భుతమైన, అజరామరమైన పాట పలకాలంటే- 'భావం పొంగాలి, రాగం పలకాలి, దానికి జీవం పోయాలి' అంటాడు ఆత్రేయ. ఆవేశం ఉప్పొంగి హృదిలోని అనుస్వరాలను, ఒక పాటగా చిత్రించే కవి అనే కళాకారుడి సృష్టికి, ఆ భావాలను స్వరాలలో కూర్చే సంగీత మేస్త్రీ కల్పన జోడై, ఆ భావాలకి, స్వర కల్పనకి, జీవంపోసే గాయకుల గళ విన్యాసం నర్తిస్తే- వినేవారికి ఆనందానుభూతి కలిగించే పాటలు, ఎదలు పులకింప చేయనది ఎవరికి? ఆ ఆనందానుభూతిని సృజించిన కవి, సంగీత దర్శకుడు మరియు గాయకులను- 'పాటకు త్రిమూర్తులు' (triumvirate of song)గా అభివర్ణిస్తాను.

తమ జీవితాన్ని కాచి, వడపోచి, మంచిని చెపుతూ- మనకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పంచి, నిరాశలో వెన్నుతట్టి, జీవనసమరంలో మార్గాన్ని చూపుతూ, స్ఫూర్తిని ఇచ్చి, మార్గాన్ని చూపిన- ఆత్రేయ, శ్రీశ్రీ, మల్లాది, సముద్రాల, పింగళి, ఆరుద్ర ఇత్యాది మహామహులు ఎందరో ఉన్నారు. ఆ మేటి సాహిత్యానికి ధీటుగా స్వరకల్పన చేసిన సాలూరి, పెండ్యాల, మహదేవన్‌లాంటి వారి దిశానిర్దేశంలో తమ అద్భుత గానం ద్వారా నటించిన- ఘంటసాల, సుశీల, జానకి, బాలు లాంటి గాయకులు తెలుగు సినిమాను, పాటను సుసంపన్నం చేశారు. ఆ తేట తెలుగు పాటలు, చక్కటి సంగీతం, మృదుమధుర గాత్రాన్ని మనకు అందించిన- ఎందరో మహానుభావులు, వారందరికీ పలికే మహత్తర నీరాజనమే ఒక విధంగా డా॥ ఊటుకూరిగారి 'తెలుగు చలనచిత్ర గీతకోశం'.

1832లో ప్రాంభమైన మాట్లాడే తెలుగు సినిమా నుండి 2000వ సంవత్సరం వరకు వచ్చిన సుమారు 5,150 సినిమాలలో 32వేల పైచిలుకు పాటలు సృష్టించబడ్డాయి. అంతటి బృహత్తరరాశిలో, మన ముందటి తరానికి నచ్చిన, మనం మెచ్చిన, రాబోయే తరాలు కొనియాడే- వేల వేల పాటలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. తొలినాళ్లలో నటులు తమ పాటలను తామే పాడుకొనేవారు. ఒకవిధంగా ఆలోచిస్తే, బాలరాజు సినిమాలో అక్కినేనికి ఘంటసాల అందించిన ప్లేబాక్ తెలుగు సినిమా పాటను మలుపు తిప్పి, ఒక మహత్తర మార్పుకు నాంది పలికింది.

సుదీర్ఘ తెలుగు పాట గమనంలో, తమ పాట తాము పాడుకొన్న నటులున్నారు, నాగయ్య, భానుమతి, అక్కినేనిలాగా, స్వీయ సంగీత సారథ్యంలో పాడుకొన్న గాయకులున్నారు- ఘంటసాల,ఎ.ఎం. రాజా, చక్రవర్తి, ఎస్పీ బాలు లాగా, తెలుగు సినిమాలో పూర్తి హిందీ పాట ఉన్న బాలచందర్‌గారి ఆకలి రాజ్యం ఉంది. చిత్రమేమిటంటే, ఆ పాటను రాసిన గాయక రచయిత పిబి శ్రీనివాస్‌గారున్నారు. వాటికి నేటికీ సినీ సంగీతచరిత్రలో అద్భుతమైన మూడు పాటలు స్వరకల్పన చేసిన పెండ్యాల నాగేశ్వరరావు ఉన్నారు.

జయభేరి: మది శారదాదేవి మందిరమే, రసిక రాజ తగువారముకామా, జగదేక వీరునికథ: శివశంకరి శివానందలహరి- ఆ మూడింట్లో రెండు గీతాలు తన ఖాతాలో వేసుకొన్న మల్లాది రామకృష్ణశాస్త్రి గారున్నారు (జయభేరి; శివశంకరి పాట, పింగళి నాగేంద్రరావు). ఆ మల్లాదివారి గీతాలలో ముగ్గురు గాన శిఖామణులు పాడిన ఒక పాట ఉంది (మదీ శారదాదేవి మందిరమే: ఘంటసాల, పిజి శ్రీనివాస్, రఘునాథ్ పాణిగ్రహి).

ఎందుకు ఇంత ఉపోద్ఘాతం అని మీకు అనిపిస్తే- దానికి సమాధానం డా॥ ఊటుకూరిగారి గత 20 సంవత్సరాల తెలుగు పాటల క్రోడీకరణే. ఆ ఘన భగీరథ ప్రయత్నాల ఫలధీకరణే- మనం వీక్షిస్తున్న ఆయన 'తెలుగు చలనచిత్ర గీతకోశం' (A Repository For Telugu Songs") పుస్తక సమాహారం .

కొంతమంది అనవచ్చు. కొందరి రచయితల, గాయకుల పాటల పుస్తకాలు చూసాము. మా గూగులమ్మను అడిగితే పాటల వివరాలు చెబుతుందే! అని. మరి ఊటుకూరి వారి పరిశోధన ఏముంది? 2000వ సంవత్సరం వరకు, తెలుగు చలనచిత్రసీమ ఎంత మంది గేయ రచయితలను, సంగీత దర్శకులను, గాయకులను పరిచయం చేసిందో ఎవరైనా చెప్పగలరా? ఆ కళాకారుల సమగ్ర సృష్టిని ఇంతవరకు చలనచిత్ర పరిశోధకులెవరైనా మనకు అందించారా?

ఈ ప్రశ్నలకు సాహిత్యచరిత్రపై కొంత అవగాహన ఉన్నవానిగా, సంగీత సాహిత్యప్రియుడుగా, తెలుగు చలనచిత్ర పాటపై మక్కువకల ప్రేక్షకుడిగా, అంతకంటే పాటల త్రిమూర్తులకు మనం ఎంతో ఋణపడి ఉన్నామని భావించే వ్యక్తిగా, మీకు విన్నవించుకొనేదేమిటంటే, ముందటి ప్రశ్నలకు ఇంత వరకూ సమాధానాలు లేవండి! ఏకొద్ది ఉన్నా, అవి అపరిపక్వం. నేడు తెలుగు విభాగాలలో PhD పట్టాలు అందుకొన్న వారి పరిశోధనా వ్యాసాలలో కూడా ఎన్నో లోపాలు, ఒకరి పాట మరొకరికి ఆపాదించి, శోధనలో ఎంతో ఉపరితలత్వాన్ని చాటుకున్న చదువులెన్నో!

తెలుగు సినీపాటల చరిత్రలో అప్పటికీ, ఇప్పటికీ సామాన్య ప్రేక్షకుడితోపాటు, తలపండిన రచయితలను కూడా తికమకపెట్టే రెండు పాటలున్నాయి. అవి ఏమిటో మీలో చాలామందికి తెలుసు. తోడికోడళ్లులోని 'కారులో షికారు కెళ్లే, పాల బుగ్గల పసిడిచాన' (ఆత్రేయ) మరియు, డాక్టరు చక్రవర్తిలోని 'మనసున మనసై' (శ్రీశ్రీ) పాటలు.

కానీ వాటిపై ఆత్రేయ, శ్రీశ్రీ స్వయంగా సందేహ నివృత్తి చేశారు కానీ లేకపోతే అందరూ పొరబడేవారే.

'గోదారి గట్టుంది, గట్టుమీన సెట్టుంది' ఆత్రేయ పాటగా ఆయన సంస్మరణలో వినిపిస్తే (నిజానికి అది దాశరథిగారి గీతం): ఫరవాలేదండి, ఎవరు వ్రాశారో మనకెందుకు? అనే సంకుచిత భావన వెలువరించే వారిని పక్కకు నెడితే ఒక అద్భుత సృజనకు మూలమెవరని, ఆలోచించే క్రియాశక్తికి, పాట వింటూ, ఆనందానుభూతిని అనుభవిస్తూ, ఆ కళాకారులను స్మరించేవారికి, సత్యశోధన అవసరం. నాకు తెలిసి తెలుగులో ఒక రచయిత యొక్క సమగ్ర పాటల సంకలనము తొలిసారి అధికారికంగా వెలువరించినది- మన అందరికీ అభిమానమైన నటుడు, 'కంచుకంఠం' కొంగర జగ్గయ్యగారు, పైడిపాలగారి సహకారంతో. సెప్టెంబర్ 13, 1989లో స్వర్గస్తులైన ఆత్రేయగారి సమగ్ర సాహిత్యంలో భాగంగా, ఆత్రేయ పాటలను మూడు సంపుటాలుగా, యుద్ధ ప్రాతిపదికిన, ఆరు నెలల వ్యవధిలో 1990లో ముద్రించారు. కానీ ఆనాడు వారికున్న పరిమితులవల్ల అంటే ఇంటర్నెట్, digitized movies లేనందున, సుమారు వందల పాటలను వారు ఆ సంకలనములో జత చేయలేకపోయామని, పైడిపాలగారు నాతో స్వయంగా చెప్పారు. నా వద్దనున్న ఆ మూడు ఆత్రేయ పాటల సంపుటాలు, ఊటుకూరిగారు పరిశీలించి, వారి వద్దనున్న పాటలతో బేరీజు వేశారు. జగ్గయ్య/పైడిపాలగార్ల సంకలనంలో ఆత్రేయ 353 చిత్రాలలో 1,089 పాటలను పొందుపరిచారు.

కానీ ఊటుకూరిగారి లోతైన పరిశీలనలో ఆత్రేయ 485 చిత్రాలకు 1,660 పాటలు రచించినట్లు నిర్ధారించారు. ఈ ఆత్రేయ సమగ్ర పాటల కూర్పు



లాగా ఎన్నో మరెన్నో కష్టతరమైన బేరీజులతో వారి తెలుగు పాటల సమగ్ర సంకలనానికి authenticity కూర్చుకొంటూ వచ్చారు.

ఊటుకూరిగారు తమ సంకలనం ద్వారా 1932-2000 వరకు, తెలుగుతెరకు వన్నెతెచ్చిన గేయ రచయితలు 559గా, సంగీత దర్శకులు 404గా, గాయకులు 1,169గా నిర్ధారించారు. తెలుగుపాట చరిత్రపై తొలిసారిగా PhD చేసిన పైడిపాలగారు, తొలి తెలుగు గేయ రచయిత 'చందాల కేశవదాస్'గా గుర్తించారు. ఎందరో రచయితలను, వారి సంక్షిప్త సమాచారాన్ని అందించారు, కానీ, మీకు 559 రచయితలున్నారని తెలియరాదు. అలాగే ఈ అందరి రచయితల సమగ్ర పాటల సంపుటి కానరాదు. అదే విధంగా 1932 నుండి 2018 వరకు, 87 సంవత్సరాల సుదీర్ఘ తెలుగు సినిమా చరిత్రలో, సంగీత దర్శకుల మరియు గాయకుల సమగ్రసృష్టి విశ్లేషించబడలేదు!

ఈ తీరని లోటును భర్తీచేసే బాధ్యత తీసుకొన్న డా॥ ఊటుకూరిగారు సదా అభినందనీయులు. తెలుగు ప్రాంతానికి సుదూర తీరంలో ఉంటూ, ఎన్నో జటిలమైన సమస్యలను అధిగమిస్తూ, కంప్యూటర్‌లో తన నైపుణ్యత మెరుగుపరచుకొంటూ, ఈనాటికీ ఉపయుక్తమైన technologyకి వేలవేలు ఖర్చు చేస్తూ, ఇంతవరకు ఎవరూ చేయలేని విధంగా, 5,150 చిత్రాల టైటిల్స్‌ను, పాత తరం సినిమా పుస్తకాలను, gramophone recordలను, cassetteలను, CDలను, ఎన్నో పుస్తకాలను పరిశీలించి, ఎందరితోనో సంభాషణలు చేసి- వారివారి వద్దనున్న వివరాలను, తన దగ్గరున్న విషయాలతో తులనాత్మకంగా విశ్లేషించి ఋజువులతో, 32,000 వేల పాటల వివరాలు నిగ్గు తేర్చి, ఆ కృషిఫలం అందరికీ అందాలని, తెలుగు చలనచిత్ర చరిత్రలో, సాహిత్య, సంగీత పరిశోధనలకు ఒక నిఘంటువుగా- authentic referenceని రూపొందించి, పాటలప్రియులకు ఆ గ్రంథం ఒక అనుబంధంగా ఉండాలని ఆకాంక్షతో, తన వద్దనున్న 'పాత బంగారం', అందరికీ మెరుపులను, ఆనందాన్ని అందచేయాలని ఈ పుస్తకాలను ప్రచురించరించడం ముదావహం. విద్యాబోధనలో ఉపయుక్తమయ్యే పుస్తకాల మాదిరి, "A Repository For Telugu Film Songs" మూడు సంపుటాలకు, ISBN Agency వద్ద International Standard Book Numbersను నమోదుచేశారు.

అలాగని తెలుగుపాటకు సంబంధించి ప్రతి ప్రశ్న తీరినదని నేననుకోవడం లేదు. ఎందుకంటే, ఇప్పటికీ రచయిత ఎవరో తేల్చలేని పాటలు వందలు ఉన్నాయి, ఊటుకూరిగారి సంకలనంలో. ఒకరి పాటలు ఒకరివిగా చలామణి అయినవి, అవుతున్నవి ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి. 'పోయినోళ్లందరూ మంచోళ్లు' అన్నట్లు, ఆ మంచోళ్లలో కలిసిపోయిన మహానీయుల కృషిపై నిజనిర్ధారణ చేసే అవకాశం ఇక ఎప్పటికీ వచ్చే అవకాశంలేని సందర్భాలు ఉన్నాయి (సముద్రాల- మల్లాది). రాబోయే కాలంలో తెలుగుపాటల పై మరియు తెలుగు చలనచిత్రాలపై పరిశోధనలకు ఊటుకూరిగారి పుస్తకాలు ఒక ప్రామాణిక గ్రంధాలుగా తెలుగుపాట ఉన్నంత కాలం నిలుస్తాయి అనడానికి నాకు ఎటువంటి సందేహము లేదు.

తెలుగు ఫిల్మోగ్రఫీ: పరిచయం తొలి తెలుగు చిత్రం భక్త ప్రహ్లాద (1932)తో ప్రారంభమైన తెలుగు చిత్ర పరిశ్రమ 2,000వ సంవత్సరం వరకు 5,100కు పైగా చిత్రాలు నిర్మించినట్లు అంచనా.

కానీ ఇంతవరకు తెలుగు సినిమాకు సంబంధించి, నటవర్గం మరియు సాంకేతిక సిబ్బంది వివరాలతో సమగ్ర గ్రంథం వెలువడలేదు. ఆశిష్ రాజధ్యక్ష కూర్పులో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్‌వారు ప్రచురించిన (1994, 1999) 'The Encyclopaedia of Indian Cinema' ఒకవిధంగా ఆ లోటును కొంత భర్తీ చేసినా, అందులో అన్ని చిత్రాల వివరాలు అందులో చోటు చేసుకోలేదు.

ఉదాహరణకు 1932-1980 మధ్య తీసిన చిత్రాలలో కోట్లాది తెలుగు చిత్రాల అభిమానులకు ఉపయుక్తమైన ఎన్నో వివరాలు, గణాంకాలు ఈ పుస్తకాల ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చిన, ఊటుకూరిగారు అభినందనీయులు.




# బలభద్రపురం రైల్వేస్టేషన్

నాలాగే డబ్బులు సంపాదించడం ఏమాత్రం చేతగాని మనిషి మా నాన్న.

తనకి తెలీని వ్యాపారాలన్నీ చేసి ఆస్తి మొత్తం హారతి కర్పూరం చేసేసేక ఎక్కడైనా పని దొరుకుద్దేమో అని ఎక్కడెక్కడో కలతిరిగి చివరకి వాళ్లమ్మమ్మగారి ఊరయిన పసలపూడి దేకేడు.


ఓల్డ్ ఎస్సెసెల్సీ చదువుకున్న తనకి చెల్లూరులో అప్పుడే కొత్తగా కట్టిన షుగర్ ఫ్యాక్టరీలో పని దొరికింది మొత్తానికి.

వెలగల అప్పారావుగారింటి దొడ్డివేపు వాటా వాళ్ల రెండో అబ్బాయి గోపాలానికొచ్చింది. ఆ గోపాళం భార్య, పిల్లలు అత్తోరి వూరయిన కొమరిపాలెంలో ఉంటారు. తనేమో భూతవైద్యం నేర్చుకోడానికి మన్యం అడవుల్లో కెళ్లిపోయేడు. దాంతో ఖాళీగా వున్న ఆ పోర్షను నెలకి రెండు రూపాయల అద్దెకి దొరికింది మాకు.

చాలా పెద్దదైన ఆ దొడ్లో ఉన్న ఆ పెద్ద పెద్ద నారింజచెట్లకి కాయలే కాయలు. పండేకా ఎంత తియ్యగా వుంటాయో పండకముందు అంత పులుపు రొడ్డు. ఇంటిగలావిడ వెలగల పెదసుబ్బయ్యమ్మ గారు చూడకుండా నాలుగు కాయలు తెంపే మా అమ్మ, రెండు బద్దలు కోసి తీసిన రసాన్ని సీవెండి గ్లాసులో పోసి నీళ్లూ పంచదార కలిపి నాకూ మా తమ్ముడికీ ఇచ్చేది.

మాకే ఆస్తిపాస్తీ లేకపోడం వల్ల ఊళ్లో డబ్బున్న రెడ్లపిల్లలెవరూ మాతో కలిసేవోళ్లుగాదు. ఆళ్లు కలిసినా కలవకపోయినా కోరి శేషయ్యగారి అరుగు మీద మిషను పెట్టుకు కుట్టుకునే కుమ్మరి బూర్రావు తమ్ముడు త్యాగరాజుగాడూ, పట్టాభిరావయ్యగారి చిన్నాగాడూ చాలా క్లోజుఫ్రెండ్సుపోయేరు నాకు.

ఆళ్లూ నేనూ బ్రాహ్మలు భరతం నర్సింగారి దొడ్డి గోడల పక్కనించి రోగిబీడు దాటుకుంటా పుంతరేవు



లోకెళ్లి ఈత కొట్టొచ్చేవోళ్లం. అప్పుడప్పుడూ చింతావోరి తోట నీడల్లో కలతిరుగుతా రాలిన మావిడికాయ లేరుకోడం, చెట్లకున్న రాజ ఉసిరికాయలు కోసు కోడంలాంటి బుల్లి బుల్లి దొంగతనాలు చేసేవోళ్లం.

ఒకరోజు, ‘‘కోసేసిన గరికిపాటి చిట్టిగారి పొలాల్లో పరిగలు ఏరదాం,’’ అంటా త్యాగరాజుగాడు అయిడియా యిస్తే ఏరడం మొదలెట్టిన నాకు పిక్కల దగ్గరా, మోకాళ్ల దగ్గరా దురదలే దురదలు. తీరాజూస్తే మేం ఏరుకున్న పరిగలన్నీ తీసుకున్న కోంటి చినెంక ట్రాజు బేడకాసు బిళ్లియ్యడానికి చాలా ఇదయి పోయేడు.

*

మా అక్కాబావలు అన్నవరం వెళ్తన్నారని తెల్సిన నేను మా అక్క పసలపూడి వచ్చినప్పుడు "ఎలాగెళ్త న్నారూ? "అన్నాను.

"మా బలభద్రపురంలో రైలెక్కెళ్తాం... ఇంకెలా గెళ్తాం," అంది మా అక్క.

"రైలుబండయితే నేనూ వచ్చేత్తాను," అన్నాను.

"దారి పొడుక్కీ మా శేష (వాళ్ల పిల్ల) నెత్తు కోవాలి మరి," అనేసి కండిషన్ పెడితే, 'సరే,' అంటా తలూపేసేను.

*

ఆ చీకట్లో మేవెక్కిన రైలు కూతేసి బద్ధకంగా కదిలిందో లేదో, ఆ రైలుకూతకంటే పెద్దగా ఏడుపు లంకించుకుంది మా అక్క కూతురు శేషారత్నం.

చంకలో వేసుకున్నా, భుజమ్మీదేసుకున్నా ఏడు పాపటంలేదా ఏడాదిన్నర వయసున్న చంటిది. నా పక్కనే కూర్చున్న దాని చిన్నాన్న, (అంటే మా బావ తమ్ముడు, అబ్బు ఆడి పేరు) ఇలా ఎత్తుకున్నాడో లేదో ఏడుపాపేసి చీకటి కొమ్మల్లోపలి చింతపువ్వు లాగ నవ్వడం మొదలెట్టింది. అలాగ ఒకసారిగాదు, రెండుసార్లుగాదు, దారి పొడుక్కీ అంతే. ఇటుపక్క అది ఏడుస్తున్నప్పుడు ఎత్తుకోటం లేదని మా అక్క తిట్లు.

అన్నవరం కొండమెట్లమీద పావలాకాసు పారేసే నని నా వీపు మీద రెండేసిన మా అక్క వెతకమంటా అరుస్తుంది. ఏడుస్తా ఆ మెట్లమీంచి ఎళ్లే జనం వచ్చే జనం కాళ్ల మధ్యలో ఎంతసేపు వెతికినా దొరకలేదా పావలా కాసు. (తర్వాతెప్పుడో చాలా ఏళ్ల తర్వాత ఇదే మెట్లమీద మా గురువుగారైన కె. విశ్వనాథ్‌గారు, *శంకరాభరణం* సినిమాలో మరచెంబు దొర్లే సీను తీస్తున్నప్పుడు, అసిస్టెంటు డైరెక్టర్‌గా పనిచేసిన నేను ఆ పావలా పారేసిన చిన్నప్పటి రోజుల్ని ఆ షూటింగ్ షెడ్యూలంతా గుర్తు చేసుకుంటానే ఉన్నాను.)

*

"మా అమ్మమ్మగారి ఊరు బలభద్రపురం. మా



అక్క, మా పిన్నిలూ, మా పెద్దీ అందరిదీ ఆ బలభద్ర పురమే," అంటా ఆ సాయంత్రంపూట త్యాగరాజు గాడికి చెపుతుంటే, "నాకెందుకు జెప్తున్నావూ?" అన్నాడు.

"ఆ బలభద్రపురం వూరు చివర స్టేషనుంది. చీకటిపడ్డాకా ఆ స్టేషన్లో రైలుబండాగుద్ది. అదెక్కి అన్న వరం వెళ్దామనుకుంటున్నాను. నువ్వూ వస్తావేంట్రా త్యాగరాజూ?" అన్నాను.

"ఎప్పుడెళ్దామేంటి?" సంబరపడతా అడిగేడు త్యాగరాజుగాడు.

"ముందు మా అమ్మనడిగి చెప్తాను," అంటుం డగా మా మధ్యలోకి దూరిన కోముట్ల చిన్నాగాడు, "నేనూ వస్తాన్రా," అన్నాడు.

"మా మీదపడి మేసేస్తావేమో... నీ దగ్గర డబ్బు లున్నయ్యా మరి?" అన్నాడు త్యాగరాజు.

నవ్వేసిన చిన్నా, "మా చెల్లి సుగుణ చెక్కభరిణి లో దాచుకున్న డబ్బులు కొట్టుకొచ్చేస్తాన్లేరా," అన్నాడు.

ఇంటికెళ్లేకా మా అమ్మకి చెపితే, "ఎవరెవరెళ్త న్నారు?" అంది.

"మిషనుకుట్టు త్యాగరాజుగాడు, కోంట్ల పట్టాభి రామయ్యగారి చిన్నాగాడూ వస్తానంటన్నారు," అన్నాను.

"కాలవ దగ్గర కిళ్లీకొట్టు పట్టాభిరామయ్యకి పిల్లల్లేరు గదా?" అంది మా అమ్మ.

"ఈయనింకో పట్టాభిరామయ్యలే. కోటిపిల్లి సూర్యప్రకాశరావుగారింట్లో అద్దెకుంటున్నారీళ్లు," అన్నాను.

"మీకూడా రాంగేడ్ని (మా తమ్ముడు) కూడా తీసుకెళ్లండి. లేకపోతే నల్లగచ్చు మీద దొర్లి ఏడుస్తా నానా పెంటా చేసేస్తాడు," అనేసి డొంకినీ తీసుకుని ఆ చెట్ల దగ్గరకెళ్లి పుల్లటి నారింజకాయలు నాలుగు రాలగొట్టి తీసిన ఆటి రసంతో పులిహోర చేసి ఇత్తడి కేరేజీ నిండా కూరి ఇచ్చింది.

కోటిపల్లి టు రాజమండ్రి వయా రాజానగరం



ఆల్ రౌండ్ బస్సెక్కి బలభద్రపురం స్టేషన్ దగ్గర దిగేం ఆ దీపాలవేళప్పుడు.

రైలాగినప్పుడు మాత్రమే వచ్చే స్టేషన్ మేష్టరు గారు టిక్కెట్లమ్మి ఆగబోతున్న బండికి జెండా చూపించి అదెళ్లేకా, బ్రిటిషోళ్ల కాలంనాటి ఆ స్టేషన్ గదికి తాళమేసుకునెళ్లిపోతున్నవాడల్లా, మమ్మల్ని చూసి, "ఏ బండికిరా?" అన్నారు.

"అన్నవరం," అన్నాను.

"నైన్ డౌను రాత్రి ఎనిమిదింటికొస్తది. అప్పుడే వచ్చేసేరేంటీ?" అంటా సైకిలు స్టేండ్ తీసి ఊళ్లోకెళ్లి పోయేరు.

మా తమ్ముడు మా అక్కాళ్లింటికెళ్లిపోతే త్యాగ రాజుగాడూ నేనూ కోముట్ల చిన్నా కల్సి ఆ పట్టాల మీదా, గంగరాయి చెట్లకింద కలతిరుగుతా గేటు దాటుకుంటా వచ్చీపోయే క్వారీ ట్రాక్టరోళ్లని పలకరిస్తా ఆళ్లడిగిన దానికి సమాధానాలు చెప్తున్నాం.

ఒక ట్రాక్టరు తొట్టిలో ఎర్రకంకర వల్ల రంగు మారిపోయిన గోచీలు పెట్టుకున్న జనాల్లో మా బావ సత్తిరెడ్డి (మేస్త్రి తాతయ్యగారి సత్తిరెడ్డి) కనపడి పలక రిస్తున్నాడు.

అది మద్రాస్ నించి కలకత్తా మెయిన్ లైన్ అవ్వడం వల్ల రకరకాల రైళ్లు వస్తా పోతున్నాయి.



వాల్తేర్ ఎక్స్‌ప్రెస్ వస్తుందంట. చెప్తున్న మనిషి గేటేస్తు న్నాడు. అది విన్న చిన్నాగాడు తన నిక్కరు జేబులో ఉన్న రాగిడబ్బు నాకు చూపించి, "ఇదా రైలుపట్టా మీద పెట్టి ఆ రైలెళ్లాకా తీస్తాను. చూస్తుం డండి తప్పడయిపోయి... ఎంత వెడల్పుగా సాగి పోద్దో," అంటా పెట్టేడు.

రైలెళ్లేకా తీస్తే వెడల్పాటి రచ్చ రేకులాగయి పోయినా రాగిడబ్బుని మాకు చూపించి, "చిన్న బొర్రెట్టి దాంట్లోకి నల్ల మొలతాడు దూర్చి మెడలో కట్టుకుంటాను," అన్నాడు సంబరంగా.

రైలు రావడానికి గంట ముందే స్టేషన్లోకొచ్చేసిన మేష్టారుతో మాటలు కలిపేసిన చిన్నాగాడు ఆ కాసేప ట్లోనే, "ఏంటి పసలపూడి షావుకారుగారూ!" అని పిలి పించుకోడం మొదలెట్టేడు.

"మేష్టరుగారూ మీ అసలు పేరేంటండీ?" అన్నాడు చిన్నా.

"బిక్కవోలు సత్యనారాయణాచార్యులు. అయితే ఆ పేరు ఇక్కడ ఎవరికీ తెలీదు," అన్నారు.

"బళ్లు ఆగేటప్పుడు మట్టుకే స్టేషన్లోకొస్తున్నారు. ఉట్టప్పుడిక్కడ ఉండక్కర్లేదాండీ?"

"అక్కర్లేదు!"

"అదేంటీ?"

"ఈ స్టేషన్ని హాల్ట్ అంటారు. అమ్మే టిక్కెట్లకి కమీషన్ తప్ప జీతంగా నాకేమీ ఇవ్వరు రైల్వేవాళ్లు. నా అసలు వృత్తి ఊళ్లో వైద్యం షావుకారుగారూ," అన్నారు మేష్టరుగారు.

ఇంకా అదీ ఇదీ బోల్డు మాటాడ్తా ఆ మేష్టారికి చాలా ఫ్రెండయిపోయేడు చిన్నాగాడు.

చీకటిగుయ్యారంలాగున్న లైట్లు లేని ఆ చిన్ని స్టేషన్లో కలతిరుగుతున్న నాకు ఎన్నో గుర్తొస్తున్నాయి. జీవితంలో ఫెయిలైపోయిన మా నాన్న కొన్నాళ్లపాటు ఈ ఊళ్లో ఉంచేసినప్పుడు రోజూ ఈ స్టేషన్లోకొచ్చి కూర్చునేవాడ్ని. తర్వాత పసలపూడి వెళ్లిపోయేకా ఇక్కడికొచ్చినప్పుడు ఎక్కువసేపు ఇక్కడే వుండిపోతే సైకిలేసుకొచ్చిన మా పెద్దమ్మ కొడుకు చిన్నోడు (ఆడసలి పేరేదో వుంది) నన్ను అన్నానికి తీసుకెళ్లే వోడు. తిన్నాకా మళ్లీ వచ్చేసి ఇక్కడే, ఈ పట్టాలమ్మటే నడుచుకుంటా ముందుకెళ్తే కానేడు అనే వూరొస్తది. కానేడు మాలక్షమ్మ అనే గ్రామదేవత జాతర్లకొచ్చి నప్పుడు కూడా నేను తచ్చాడేదీ స్టేషన్లోనే. ఒకటా రెండా ఎన్ని పసుపుపచ్చటి జ్ఞాపకాలీ స్టేషన్లో!

రాత్రి తొమ్మిది దాటేకా వచ్చిన నైన్ డౌన్ పాసింజరెక్కాం.

మా అమ్మ ఇచ్చిన పులిహోర కేరేజీ పట్టు కొమ్మని మా తమ్ముడికిచ్చి కిటికీలోంచి చీకట్లోకి చూస్తున్నప్పుడు దూసుకుంటా వస్తున్న గాలి నా ముఖానికి తగుల్తుంటే ఒకటే తిమ్మిర్లు. పెదాలు తడారిపోతున్నాయి.

ప్రతి స్టేషన్లోనూ ఆగిపోతున్న పాసింజరు పెద బ్రహ్మదేవం స్టేషను దగ్గరైతే చాలాసేపుండిపోయింది. ఇక సామర్లకోట స్టేషనొచ్చేకా తీసుకెళ్లి లూప్‌లైన్లో

పారేసినట్టున్నారు. రెండు గంటల తర్వాత వెనక్కొచ్చి ముందుకి కదిలింది.

ఆగుతా నడుస్తా అన్నవరం స్టేషన్లోకొచ్చే టప్పటికి తెల్లవారుఝాము మూడైంది.

మా తమ్ముడు, త్యాగరాజుగాడు, 'ఎందు కొచ్చేంరా,' బాబూ అనుకుంటా నిద్రమొఖాల్తో దిగుతున్నారు. చెప్పకపోడమే, నా మొకం కూడా అలాగే ఏడుస్తుంది. ఒక్క చిన్నాగాడు మట్టుకి సైకిలు బెల్ స్ప్రింగ్ మింగినట్టు మాంచి హుషారుగా ఊగిపోతున్నాడు. అరకు దగ్గర బొర్రాగుహలో కాగడాలాగ ఒకటే వెలిగిపోతుందాడి ముఖం.

స్టేషన్‌కి ఎడంపక్కనున్న కొండమీద ధగధగా వెలిగిపోతున్న లైట్ల మధ్య సత్యనాణమూర్తి గుడి. పక్కనే ఉన్నట్టు కనిపిస్తుందిగానీ నడుచుకుంటా వెళ్తుంటే ఎంతకీ తరగడం లేదు దూరం. ఆ చీకట్లో కనపడలేదుగానీ మధ్యలో గోపాలపట్నం అనే ఊరుంది. అది దాటుకుని కొండ పైకెక్కేటప్పటికి బాగా తెల్లారిపోయింది. అక్కడ్నించి ఒకటే ఎండ, చెమటకి చిటచిట్లాడిపోతంది శరీరం.

*

గుళ్లు గీయించుకుని స్నానాలు చేసేకా దేవుడి దర్శనం చేసుకుని మెట్లు దిగుతా మధ్యలో మంచి నీళ్లున్న చోట చూసుకుని ఆగి కేరేజీ విప్పుకుని తినడం మొదలెట్టేం పులిహోర.

ఉప్పేసిన నారింజకాయులరసంలో ఊరి రంగు మారిన పచ్చిమిరపకాయల రుచి పుల్లపుల్లగా, ఉప్పుప్పగా మామూలుగా లేదు.

ఖాళీ అయిపోయిన కేరేజీ కడిగేసి మా తమ్ముడికిచ్చేసి మెట్లు దిగుతున్నప్పుడు నా భుజమ్మీద తడి కాశీ తువ్వాలు విప్పి అప్పుడే గీయించుకున్న త్యాగరాజు గాడి గుండు మీదేసి లాగుతుంటే పల్చగా ఆ గుండుకంటుకుపోయినా తువ్వాలు ఎంతకీ ఊడి రాదే. దాని బదులు ఎనక్కీ, ముందుకీ ఆడొస్తన్నాడు.

అసలే నిద్ర తక్కువై చాలా చిరాగ్గా వున్న త్యాగరాజుగాడికి చిర్రెత్తుకొచ్చి నామీదకి దూకేసేడు.

ఇద్దరం తెగ కొట్టేసుకుంటుంటే మధ్యలో కొచ్చినా చిన్నాగాడు, సైతిగా మాటాడతా చాలా గమ్మత్తుగా విడదీసి ఆడూ నేనూ ఈ జన్మకి దెబ్బలాడుకోకుండా కలిపేసేడు.

కొండ దిగేకా కింద కొనుక్కున్న ప్రసాదం పొట్లాల్లో ఒకటి విప్పి ప్రసాదాన్ని నోట్లో పెట్టుకున్నానో లేదో మామూలు రుచికాదు. ఆ రుచి ఇంకెక్కడా రాదు. అప్పుడే పీకల్దాకా పులిహోర లాగించినా తలో రెండు పొట్లాలు తినేసేకా ఇంకో పొట్లం కొనుక్కుందామంటే డబ్బులు సరిపోటంలేదు. అది చూసిన త్యాగరాజు నా భుజమ్మీద చెయ్యేస్తా నాకు అప్పిచ్చేటప్పటికి ఇద్దరం వెళ్లి తలో పొట్లం కొనుక్కు తెచ్చుకున్నాం.

మమ్మల్ని చూసిన చిన్నా మా తమ్ముడితో, "చూసేవా రావుడూ... ఆళ్లిద్దర్నీ ఎలా కలిపేసేనో," అంటా నవ్వేసి, "నాక్కూడా అప్పివ్వరా," అని త్యాగరాజునడిగితే, "ఉంటే ఇద్దును. చూస్కో టిక్కెట్టు డబ్బులు తప్ప," అన్నాడు.

అన్నవరం నించి బలభద్రపురానికి రైలు టిక్కెట్టు డబ్బులు తప్ప ఎగస్ట్రాగా ఏగాణీలేదు.

స్టేషన్లోకొచ్చేకా అంతా టిక్కెట్లు కొంటుంటే చిన్నా మట్టుకి కొన్లేదు.

"అదేంట్రా?" అన్నాను.


నవ్వుతున్నాడు చిన్నా.

"టికెట్టు కలెక్టరు పట్టుకుంటే," అన్నాడు త్యాగరాజు.

మళ్లీ నవ్వేసిన చిన్నా ఎవరో అప్పుడే వైజాగు రైలు దిగేసేకా పారేసిన టికెట్టు కనబడితే తీసి జేబులో పెట్టుకుంటుంటే చూసిన మా తమ్ముడు, "అదెందుకూ?" అన్నాడు.

మాటాడకండా మళ్లీ నవ్వేసినా చిన్నా వాలకం చూసిన త్యాగరాజు, "ఈడితో ప్రయాణం చేస్తే మనల్ని కూడా బొక్కలో ఏసేస్తారేమోరా," అన్నాడు.

రాజమండ్రీ వేపెళ్లే పాసింజరు బండొస్తే ఎక్కేసేం.




రాత్రి బండిలాగ కనిపించిన ప్రతి స్టేషన్లో ఆగి అక్కడి జనాన్ని పలకరించేక వస్తానన్నోళ్ల నెక్కించు కునిగానీ ముందుక్కదలడం లేదు బండి.

టిక్కెట్టు కలెక్టరొస్తుంటే చాలా అర్జంటన్నట్టు బాత్‌రూమ్‌లోకెళ్లిపోయిన చిన్నా అతనెళ్లేకా నవ్వుతా వచ్చేడు.

బిక్కవోలు స్టేషను దాటిన మా పాసింజరు కానేడు మాలక్ష్మమ్మ గుడి కూడా దాటేసి వస్తున్న బలభద్రపురంలో ఆగడానికి స్లో అవుతుంటే ఇందాక సంపాయించిన పాత టిక్కెట్‌ని నోట్లో వేసుకుని నమలడం మొదలెట్టేడు చిన్నా.

రైలాగేక అందరి దగ్గర టిక్కెట్లు తీసుకుంటున్న మేష్టారు, "ఏవండీ షావుకారుగారూ బోడిగుండులో భళేగున్నారు, టిక్కెట్టివ్వండి," అన్నారు.

"అయ్యయ్యో," అంటా మతిమరుపోళ్లా నటిం చిన చిన్నా నోట్లో నమిలిన టిక్కెట్టు తీసి మేష్టరుగారికి చూపించేటప్పటికి, "భళేవోడివయ్యా పసలపూడి షావుకారూ," అంటా నవ్వేసేడా బలభద్రపురం స్టేషను మేష్టారు.

*

కాలం చాలా చిత్రమైంది. మనుషుల జీవితాల తాలూకు స్క్రీన్‌ప్లేలు గమ్మత్తుగా రాయడం కాలానికే తెల్సు.

బాధ అనేదెప్పుడూ ఎరగని చిన్నా సందడే సందడిగా జీవితాన్ని గడిపిన చిన్నా సడెన్‌గా ఆత్మ హత్య చేసేసుకున్నాడు. చిన్నమోరి అరుగు మీద మిషను కుట్టుకునే త్యాగరాజు ఇప్పుడు బాగా పెద్దో డయిపోయి ఖాళీగా వున్న పాలకేంద్రంలో కుట్టు కుంటున్నాడిప్పుడు.

నా సినిమాల్లోనూ, కథల్లోనూ ఊరు చివరి పొలాల మధ్యలోంచెళ్లే రైలుబళ్లూ, చిన్ని రైల్వేస్టేషను ఎప్పుడొచ్చినా దాని వెనకున్నది మా బలభద్రపురం రైల్వేస్టేషన్. నా దృష్టిలో ఒకానొక మా గొప్ప అను భూతి మా బలభద్రపురం రైల్వేస్టేషన్... దాని గురించి ఎంతయినా రాయగలను. ఏదయినా (సినిమాల్లో) తియ్యగలను.

అంతటి అద్భుతం, అపూర్వం ఆ బలభద్రపురం స్టేషను...

*

మా మాయ్యనెవరో బిక్కవోలు నక్కలోళ్లు చంపేసేరంటే చూడ్డానికెళ్లినప్పుడు ఆ బలభద్రపురం స్టేషన్లోకెళ్లి కూర్చున్నాను. మా అమ్మమ్మ కాలం చేసినప్పుడొచ్చి కూడా ఆ స్టేషన్లోనే కూర్చున్నాను. లేడీస్ టైలర్ రిలీజప్పుడొచ్చి ఏ బంధువింటికి వెళ్ల కండా సరాసరి ఆ స్టేషన్లోకెళ్లి ఆ బెంచీల మీదే దేకేను. మా మేనకోడలు కొడుకు బుజ్జి పెళ్లి మామిడాడ సూర్నాణమూర్తి గుళ్లో అయితే వెళ్లి తిరిగొస్తా ఈ స్టేషన్లోకొచ్చేను. నిరుడు జనవరిలో మా అక్క సత్య వతి చనిపోతే వచ్చినోడ్ని ఈ స్టేషన్లోనే కలతిరుగు తుంటే పండు ముసలోడయిపోయిన ఆనాటి స్టేషను మేష్టారు ప్రేమగా పలకరించేరు.

*

అన్నవరం కేంటీన్ నంబ్బారావుగారిని ఇంటర్వ్యూ చెయ్యడానికి ఆనాడెక్కినట్టు పాసింజ రెక్కెళదామనిపించిన నేను, మా మేనకోడలు కొడుకు బుజ్జికి ఫోన్ చేసి ఇక్కడ రైళ్లాగే టైములు తెల్సుకుని నాకు వాట్సప్ మెసేజ్ చెయ్యమన్నాను.

ఫోన్ చేసి రైళ్ల వివరాలు చెప్పిన బుజ్జి, "మీకో బ్యాడ్ న్యూసండీ పెదనాన్నా," అన్నాడు.

"ఏంటీ?" అన్నాను.

"ఇక మా బలభద్రపురం స్టేషన్లో రైళ్లాగవం టండీ... మరి రైళ్లాగకపోతే మా స్టేషను పడగొట్టేస్తారు గదండీ???" అన్నాడు బుజ్జి.

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

కథ

*కె. సభా

# మిథున లగ్నం



"ఏమిట్రా ఆలోచిస్తున్నావు? మీ అమ్మ చెప్పిందిలే... ముందు ఆ కట్ట క్రింద తోట ఆడేసిగానీ పోవడానికి వీలుకాదు. ఆ పని చూడు. ఉగాది ఇంకా యిరవై రోజులుండగానే అత్తగారింటికి పయనం ఎందుకూ?" అని సాగదీశాడు మాధవయ్య.

నాన్నగారి ముందు అట్టే నిలబడి మాట్లాడే అలవాటే లేదు బసవయ్యకు. మారు మాట్లాడకుండా కట్ట క్రిందకి వెళ్లిపోయాడు. తోట చుట్టూ తిరిగి చూచాడు. నాన్న చెప్పింది నిజమేననిపించింది. చుట్టూ ఉన్న తోటలు గూడా అయిపోవచ్చినై. అదను తప్పితే చెరకు ఎండిపోతుంది. ఇప్పుడైతే గెడకు కడివెడు పాలు గారకపోయినా మోపుకో కడవైనా వస్తుంది. ఉగాదికి అత్తగారింటికి వెళ్లి మళ్లీ వచ్చేలోగా తోట పరిగిలిపోతుంది.

వెంటనే పొయ్యి కట్టించాలనుకొన్నాడు. అక్క డిక్కడి గానుగాడితే శ్రమ కూడా తగ్గుతుంది. నిరుడు గానిగింటిదాకా చెరకులను చేరవేయడానికే ఎద్దులకు సరిపోయింది. అంచేత ఆ రాత్రే పని ప్రారంభించాడు. పొద్దు పుట్టేటప్పటికి గానుగకు కావలసిన సరంజామా అంతా సేకరించాడు. పెనిమ, గోర, దోనె, సిబ్బె అన్నీ చేర్చాడు. కానీ గానుగలో చంద్రవంక విరిగిపోయింది. పేటలో సుబ్బరామయ్య వద్దకు మనిషిని పంపి అదీ తెప్పించాడు. .

చెరకులు కొట్టడానికీ, చెలగడానికి కూలీలు వచ్చారు. చెరకులు పెట్టడానికి ఓ కుర్రాడు చాలు. తోలడానికింకో కుర్రాడు. పెనిమ ముందు మాత్రం మంచి మనిషి కావాలి. సేద్యగాడు పైపనులు చూచు కొంటాడు. గానుగ తిరగడం ప్రారంభించింది.

బసవయ్యకు సుభద్రమీద మనసు పోయింది. అతని ఆలోచనకు కారణం లేకపోలేదు. సుభద్ర యింటికి వచ్చాక గానుగెత్తి ఉంటే ఎంతో బావుండేది. ఆమె గానుగలో చెరకులు పెడుతుంటే తాను ఎద్దు లను తోలేవాడు. తాను చెరకులను కొట్టి పడేస్తుంటే ఆమె మోపులు కడుతుండేది. తాను బండిలో నిలబడి నపుడు ఆమె మోపులందిస్తుండేది. అంతేనా ఉడు కుడుకు వరి నూకల సంగటి- చింత చిగురూ లేత వంకాయలూ పచ్చి మిరపకాయల పుల్లగూరతో ఆమె మధ్యాహ్నం అన్నం తెస్తే పందిరి క్రింద కూచుని ఆప్యాయంగా తినేవాడు గదా! ముదురు పాగులో వెలగపండును ఉడికించి ఇచ్చేవాడు. లేతపాగులో శనగలూ, కొబ్బరి ముక్కలు పేరిన నెయ్యి కలిపి పంచుకొనేవారు.

వెన్నెల రాత్రుల్లో తడియారని చెరకు పిప్పి పరుపుల మీద లేత బెల్లం పాగు సువాసనల మలయ మారుతాలలో కట్టక్రింద మనోహరమైన ప్రకృతిలో సుభద్రా తానూ ఒకరిలో ఒకరు లీనమైపోయేవారు.

నాలుగైదు లేత మిరపకాయలూ, ఒకటి రెండు నిమ్మపండ్లూ చెరకు గడల చీలికలలో పెట్టి వాటిని గానుగలోకి వదిలితే ఆ వచ్చే చెరకు పానకంలో కాశీ పిచనాల సన్నబియ్యం ఉడికించి ఆ పొంగలిని ప్రతి సాయంకాలం తినేవారు. ఇట్లా ఆలోచనలు ఎన్నో ఉండగా నాన్నగారు ముందు తోటను ఆడించి ఆ వెనుక అత్తగారింటికి వెళ్లి సుభద్రను తీసుకురమ్మ న్నారు. అవును నాన్నగారు చెప్పింది అక్షరాలా నిజం. పిప్పిదేలిన చెరకు ఎందుకు పనికివస్తుంది? పుచ్చిపోతే పుర్రు బెల్లం కూడా కాదు. అసలు సవరం బంగారు బెల్లం యిప్పుడైతేనే అవుతుంది.

'కట్టక్రింద చెరకుతోట మాత్రం ఉంది. దాన్ని పూర్తిచేసిన వెనుక మీ అల్లుడు వస్తాడు. పండక్కి నాలుగు రోజులు ముందుగానే పంపుతాను,' అని జాబు వ్రాయించాడు మాధవయ్య.

జాబును సుభద్ర చదువుకొన్నది. ఆమె ముఖం లో అంతకుముందున్న ఉత్సాహం తగ్గిపోయింది. ఈ మనిషి ఎంత పనిచేశాడు. ఎల్లమ్మ తిరణాలకంతా యిక్కడుంటానని చెప్పి పోయాడు. పండుగ పది రోజు లుండనగానే ఎల్లమ్మ తిరణాలు వస్తుంది. తిరణాలు చూసుకొని ఆ రాత్రికి సినిమాకు కూడా వెళ్లదామని పూరించాడు. అక్కడ ఫొటోలు కూడా తీసుకుందా మన్నాడు. ఈ కట్ట క్రింద మడికి యిప్పుడేమొచ్చింది? ఉగాది పోయాకనే కట్ట క్రింద గానుగెత్తుతామని పది మార్లు చెప్పి వెళ్లిన పెద్దమనిషి యిప్పుడిట్లా కూచుంటే ఏం చెయ్యాలి!

ఆమె చాలా చాలా అనుకొన్నది. ఎల్లమ్మ తిరు ణాలకు అన్ని వైపుల నుంచి జనం వస్తారు. ఊళ్లో

ప్రతి యింటికీ చుట్టాలు వస్తారు. ఇంటి ఆడ పడుచులు తమ తమ మొగుళ్లను వెంటేసుకొని ఊరేగుతుంటే వారి మధ్య నేనెట్లా వెళ్లగలను అని నొచ్చుకొన్నది కానీ తిరుగు జాబు వ్రాసే ధైర్యం లేదు. వ్రాస్తే ఎవరికి వ్రాయాలి? ఏమని వ్రాయాలి! పోనీ అమ్మకైనా చెప్పి నాన్నగారి చేత వ్రాయిద్దామంటే వదినెకు తెలిస్తే ఒకటే వేళాకోళం ఆరంభిస్తుంది. అంతకు అ ఇంకా పదేను రోజులు ఇట్లా పడిగాడ్పులు కాస్తే దొరగారు అప్పుడు దిగుతారేమో బండిలో వచ్చి. ఈ ఎండకా గానుగ ఆడకంలో బాగా మసిబారి పోతాడు. ముందే కారు నలుపు. ఆ పళ్లు తెల్లగా ఉన్నాయి గానీ...

ప్రియుని గురించి అనుకోవడంలో ఆమెకు సిగ్గు ఆవరించింది ఉన్నట్టుండి. వచ్చే నవ్వును మునిపళ్లతో ఆపుకొంటుండగానే వదినె వచ్చి జాబందుకొని, "ఏం రాశాడమ్మా నీ అర్జునుడు," అన్నది.

"కాకేమే, నోరు లేనిదనేనా," అంటూ లోపలికి వచ్చింది చంద్రమ్మ.


"నేనేమన్నానూ... జాబు వచ్చింది గదా ఏమని వ్రాశాడని అడిగానంతే," అన్నది కృష్ణమ్మ.

"చెరకు గానుగయ్యే వరకూ రారంట," అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయింది సుభద్ర. ఆమాట విన్నదే అత్తా కోడళ్లకు దిగాలుమన్నది. ఈ రోజో రేపో వస్తాడని రోజుకో పిండివంట, పూటకో ఫలహారం తయారు చేయడానికి అన్నీ అమర్చుకొంటున్నారిద్దరూ. అల్లుడు రావడం వాయిదా పడగానే వారిలో నిరుత్సాహం ఆవరించింది.

"సరే... సేద్యం చేసే వాడికి సెలవెక్కడుంది," అంటూ ప్రవేశించాడు చెంగయ్య.

చెంగయ్యను చూడగానే కోడలు పెరటివైపు వెళ్లిపోయింది. చంద్రమ్మ మాత్రం చెంగయ్య కాళ్లవైపు కూచుని కూతురికి పంపవలసిన మర్యాదలను గురించి ప్రస్తావించింది.

చెంగయ్య అంతకుముందే నిశ్చయించుకొన్నాడు. మగబిడ్డతో పాటు ఆడబిడ్డలకు కూడా ఆస్తి మీద హక్కులున్నాయని తెలిశాక ఆయన ముందు వెనుకలు చూడకుండా ఉగాది సాంగ్యానికి బాగా పెట్టి పంపించాలనుకొన్నాడు. ఆ మాటకు వస్తే చంద్రమ్మే కొంచెం వెనకడుగు వేస్తుంది. కోడలు కృష్ణమ్మగాని, కొడుకు సబ్బయ్యగానీ సుభద్రకు ఎంత పెట్టినా అడ్డు చెప్పరు. పెళ్లినాడే సుభద్రకు పదహారు సవరాల కాసుల పేరూ, ఒక బంగారు వడ్డాణం తీసి పెట్టారు.



ఉగాది సాంగ్యమపుడు కొనవలసినవెన్నో ఉన్నాయి. పిండికొద్దీ నిప్పట్టు అన్నట్లు డబ్బు కొద్దీ ఉంటుంది ఖర్చు.

"తిరుపతిలో కంటే కాళహస్తిలో పాత్రలు చౌకగా దొరుకుతాయంటారు. నిలువండాలు రెండు, కడియాలండాలు రెండు, హంస బొమ్మల దీపస్తంభాలు, ఇంకా కావలసినవన్నీ అక్కడ కొనుక్కోవచ్చు," అన్నాడు చెంగయ్య. ఆ సమయంలోనే పెరటివైపు నుంచి కిటికీ ప్రక్క నిలబడి కృష్ణమ్మ గునుస్తూ అన్నది.

"ఆ కొనేవేమో శిలవరం పాత్రలే కొనండి. ఇప్పుడందరూ అవే కొంటున్నారు. ఎప్పుడూ వెండిలాగా తళతళలాడుతుంటాయి."

"ఆ దానికేం, అసలు వెండి బిందెలూ, వెండి దీపాలు కూడా కొనవచ్చుగానీ," అన్నది చంద్రమ్మ.

"కానీలేదు, అర్ధణాలేదు. ఈ ఉగాదికి నాలుగు వేలు ఖర్చు పెట్టేస్తాను. వెండి సామానులు కూడా ఎక్కువే కొంటాను. మదరాసు నుంచి అద్దాల బీరువా, స్ప్రింగు మంచం, మెత్తలూ, దిండ్లు కొనుక్కురమ్మని మిట్టా నారాయణయ్యకు చెప్పేశాను," అన్నాడు చెంగయ్య.

"కొనండి కొనండి... అప్పు లేకుంటే ఎంతైనా సరే. అప్పు చేశారంటే కొంప మునుగుతుంది," అంటూ హెచ్చరించింది. చంద్రమ్మ.

మల్లెతీగల మాటున పొంచి వింటున్న సుభద్ర నాన్న ఎంత మంచివాడు! అనుకొన్నది. అద్దాల బీరువా, స్ప్రింగు మంచం... వెండి సామాన్లు. ఓహో! ఇంకా ఎన్నో కావాలి! అంతా ఒక లిస్టు వ్రాస్తే బాగుండుననుకొన్నది!

*

అత్తగారింటికి వెళ్లాలనే ఆతురతతో రోజుకు పన్నెండు నుండి పధ్నాలుగు పదేను పెనిమలు వరకూ దించేయడం ప్రారంభించాడు బసవయ్య. పండుగ నాలుగు రోజులుందనగానే పని ముగిసిపోయింది. పనివారికందరికీ యివ్వవలసిన మామూళ్లు ఇచ్చి పంపేశాడు.

గాజులపల్లె పరసలో కొన్న కొత్త కోడెలు బండికి కట్టాడు. చెల్లెమ్మనూ బావనూ బండిలో ఎక్కించుకొని అత్తగారింటికి పయనమయ్యాడు కొత్త అల్లుడు బసవయ్య. కొత్త కోడెల కుప్పెల్లో గడ్డలు ఘల్లుఘల్లు మంటున్నాయి. దారి పొడుగునా పూతా పిందెల మామిడి తోటల్లో కోకిలలు తియ్యగా పాడుతున్నాయి. బసవన్నకు దారి కనిపించడం లేదు. అతని కనులకు సుభద్ర సమ్మోహనాకృతి మాత్రమే కన్పిస్తోంది.

వాయువేగ మనోవేగాలతో నడిచిపోతున్నది బండి. ముక్కొండ అంచులు దాటి మల్లెలకోనలో సెలయేటి గట్టున ఆగింది బండి. అంతవరకూ బండిలో కూచున్న చెల్లెమ్మను కూడా పలకరించలేదు బసవయ్య. బావ రుద్రయ్య మాత్రం ఒకటి రెండు మార్లు పలకరిస్తే పరధ్యానంగా సమాధానమిచ్చాడు.

"మీ అన్నకు మతి ఎక్కడో ఉందే. లేకుంటే ఆమడ దూరం వరకూ మూగలాగ ఉండిపోతాడా," అన్నాడు రుద్రయ్య చెల్లెమ్మ భుజాన్ని తడుతూ.

అప్పుడు జ్ఞప్తికి వచ్చినట్టు, "ఏమన్నావు బావా! ఈసారి అనూ," అంటూ ములుగర్రతో పొడవబోయాడు బసవన్న.

"దిగరా ఎల్లయ్యా! ఇంకో గంటసేపేలే," అంటూ పకపక నవ్వాడు రుద్రయ్య.

ఏటిగట్టున లే ఎండలో మిలమిలలాడే లేత మోదుగాకులు కోసుకొచ్చాడు బసవయ్య. ముగ్గురూ కూచుని చద్దన్నం తిన్నారు. కోడెలకు నీళ్లు తాపి బండి గట్టాడు బసవయ్య.

పొద్దు నడిమింటికి వచ్చింది. మిడిమిడి ఎండలో ఘణఘణమంటూ బండి ఆగిన చప్పుడైంది చెంగయ్య యింటి ముందు. సుభద్ర రివ్వుమంటూ బయటికి వచ్చి బండి నుంచి దిగుతున్న వారిని చూచి తుర్రుమంటూ లోపలికి పారిపోయింది.

"ఏమిటే... ఏమిటే... ఎందుకలా పరుగెత్తుతున్నావు" అన్నది కృష్ణమ్మ.

"వచ్చారు... వాళ్లు వచ్చారు," అని చక్కా వెళ్లి పెద్దింటిలో సజ్జలగాదె ప్రక్కన నక్కి కూచున్నది సుభద్ర. -

"ఓసి నీ యిల్లు బంగారంగాను! అంత సిగ్గేమిటే..." అంటూ చంద్రమ్మ అదరాబాదరా బయటికి వచ్చేలోగా ముగ్గురూ బండి దిగి వసారాలో నిల

బడ్డారు. కృష్ణమ్మ అందరికీ కాళ్లకు నీళ్లిచ్చింది. చక్కెర పానకం దాహానికి తెచ్చి పెట్టింది. బసవయ్య వసారా లో ఉన్న బెంచీ మీద దిండు కానుకొని కూచున్నాడు. ముఖం చూపకనే పోయింది. మళ్లీ ఎప్పుడు కన్పి స్తుందో అతనికి తెలియదు.

చెల్లెమ్మ లోపలికి వెళ్లిపోయింది. రుద్రయ్య స్నానం చేయడానికి పెరట్లోకి వెళ్లిపోయాడు. బెంచీకి నేరుగా ఉన్న కిటికీ నుంచి లోపలికి చూచాడు. ఉహూ!.... చూపు ఆనేటంత దూరంలో తన ప్రేయసి ఉన్న జాడే కన్పించదు. ఇంతలో గాజుల గలగల విన్పడి వంటగది వేపు చూసాడు. కృష్ణమ్మ...

నాలుక్కరచుకొని మెల్లగా పైకి లేచి పెద్దింటి వేపు వెళ్లాడు. అక్కడ చెల్లెమ్మా సుభద్రా గుసగుసలాడు కొంటున్నారు. తన్ను చూచిందే సుభద్ర మళ్లీ గబగబా వంటగదిలోకి వెళ్లిపోయింది. చెల్లెమ్మ అన్నవైపు తిన్నగా చూచి, "బలే వదినె," అంటూ ఆమె గూడా వంటగదిలోకి వెళ్లిపోయింది.

"ఊ... కానీ... ఎన్నాళ్లు తప్పించుకొని తిరుగు తుందింట్లో,' అనుకొని తన్ను తానే సముదాయించు కొని మళ్లీ వసారాలోకి వెళ్లి బెంచీ మీద పడుకొన్నాడు బసవయ్య. ఐదు నిమిషాలు గడిచాక స్నానం చేయ డానికి రమ్మని అత్తగారు చెప్పడంతో పెరటివైపు వెళ్లాడు. పెరటిలో మల్లెపందిరి కొత్తగా వేసినట్లుంది. ఎండకు చాటుగా స్నానాల గదికి వెదురు చాపలు వేసారు. బసవయ్య స్నానాలగదిలో ప్రవేశించాడు. అత్తగారు నీళ్లు తోడిపెట్టి వెళ్లిపోయారు. బసవయ్య స్నానం చేసాడు. కానీ ఉతికిన బట్టలు అందించేవారు లేరు. అక్కడి నుండే కేకవేస్తే బావుండదుగా! చిన్ని తువ్వాలును కట్టుకొని వసారాలో దూరి లోపలికి పోవడానికి కొంచెం సిగ్గుగానే ఉంది. ఇక్కడితడిట్లా సతమతమవుతుంటే లోపల వదినే మరదళ్లకు పేచీ వచ్చింది. చెల్లెమ్మ పెట్టెలో నుంచి బట్టలు తీసి బయటపెట్టి సుభద్రను కేకేసింది. "ఇదిగో వదినే మా అన్నయ్య పంచె పట్టుకెళ్లు," అనగానే ఆ పిల్ల సిగ్గుతో కుంచించుకొంటూ తలుపు చాటుకు వెళ్లిపోయింది.

"నువే తీసుకెళ్లి యిస్తేనేం," అన్నాడు రుద్రయ్య.

"చెల్లెకు సిఫార్సు వస్తున్నారట్లే ఉంది. అది నా పనిగాదండీ. అంత అక్కరగా ఉంటే మీరే పట్టుకెళ్లి యిచ్చిరండి," అంటూ త్రిప్పికొట్టింది చెల్లెమ్మ.

ఈలోగా వంటగదిలో నుంచి కృష్ణమ్మ వచ్చింది.

"చూడక్కా! పంచె పట్టుకెళ్లి అన్నకిచ్చి రమ్మంటే తలుపు చాటున దాక్కున్నది," అంటూ ఆవైపు చూపెట్టింది చెల్లెమ్మ.

"నీకెందుకమ్మా! అక్కడ పడేసి నువ్వు లేచిరా! అంతా ఆటగా ఉంది," అని చెల్లెమ్మను వంటగది లోకి తీసుకపోయింది కృష్ణమ్మ.

సమయానికి చంద్రమ్మ అరిటాకుల కోసం మనిషిని పంపడానికి వెళ్లిపోయింది.

స్నానాల గదిలోనున్న బసవయ్య చాలాసేపు ఆలోచించి చివరికి, "చెల్లెమ్మా! చెల్లెమ్మా!" అంటూ సన్నగా పిలిచాడు.

చెల్లెమ్మ బదులివ్వాలనుకొనేలోగానే, ఆమె నోటి కడ్డంగా చెయ్యి పెట్టి, "నువ్వూరుకో కాసేపు," అన్నది కృష్ణమ్మ.

సుభద్ర మాత్రం ఉన్నచోట నుంచి కదల్లేదు. చివరికి బసవయ్య తువ్వాలును చుట్టుకొని గబగబా వసారా దాటుకొని వెళ్లాడు. అక్కడ నట్టింటి పెట్టెమీద నున్న పంచె ఇంటిలోకి నెత్తుకొని తలుపు కాస్తా వారా చేద్దామని అక్కడికి వచ్చాడో లేదో సుభద్ర కన్పించింది.

"అమ్మదొంగా!" అంటూ ఆమెను పట్టుకో బోయాడు.

*


కంచికి వెళ్లిన చెంగయ్య ఆ మరునాడే వచ్చేసాడు. మూడువందలు పెట్టి సుభద్రకో పట్టుచీరె తెచ్చాడు. అల్లునికి పట్టుపంచలూ, చెల్లెమ్మకో పట్టు చీరె, రుద్రయ్యకో జత పట్టుపంచెలూ తెచ్చాడు. మొత్తం తొమ్మిది వందలైందని చంద్రమ్మకు చెప్పాడే కానీ మూడువందల చీరె నాలుగువందలైనా ఉంటుం దని ఆమె అంచనా. కూతురంటే చెంగయ్యకు తగని ప్రేమ.

'ఇంకో పది సవరాలైనా పెట్టు కానీ బట్టలెం దుకు అన్ని డబ్బులు తగల బెట్టడ,'మని చంద్రమ్మ చెప్పినా అతడు వినిపించుకోలేదు. ఒక్క జానెడు వెడల్పున సరిగెపోసిన ఏనుగు అంబారీల అంచు...

ఒక్క గజం వెడల్పుతో పమిట కొంగు నిండుకూ బంగారు పువ్వులు.... సుభద్ర చీరెను చూచి మురిసి పోయింది. ఊరిలో నున్న ప్రతి యిల్లాలూ పనిగట్టు కొని వచ్చి ఆ చీరెను చూచి వెళ్లారు.

చంద్రమ్మ సంబరం చెప్పతరంకాదు. కృష్ణమ్మకు ఊపిరి సలపలేనంత పని. ఐదు పెద్ద అండాల నిండుకూ కజ్జాలు కల్పించారు. మరో మూడు కడియాల అండాల నిండుకూ మనువుపూలు కల్పిం చారు. ఈ ఫలహారాలూ, పండ్లూ ఒక్క బండికి సరి పోతే, పాత్రలో బండికి పేర్చి, మరో బండిలో అద్దాల బీరువా, ఇంకో బండిలో పందిరి మంచం ఇట్లా నాలుగు బండ్లు సామాన్లతో నింపి, మూడు బండ్లలో మనుషులు వెడితే మర్యాదగా, హుందాగా ఉంటుం దని చెంగయ్య ఆలోచన. ఏడు బండ్లతో కూతురూ అల్లుడూ వెళ్లి దిగినపుడు ఆ ఊళ్లో ముక్కుమీద వేలేసుకొంటారని, కూతురికి మంచి మర్యాద ఉంటుందని అతడు అనుకొన్నాడు. చంద్రమ్మ కూడా అంగీకరించక తప్పలేదు. ఒకవంక జరగవలసిన ఏర్పాట్లను చూస్తూ వాళ్లు సతమతమవుతుంటే పది నిమిషాలైనా సుభద్రతో మాట్లాడే అవకాశం దొరక లేదనే ఆతురతతో బసవయ్య ఆలోచిస్తున్నాడు. తాను యింట్లోకి వెడితే వసారాలోకి వచ్చేస్తోంది. సాహసించి వంట గదిలోకి అడుగు పెడితే పెరటిలోకి తుర్రు మంటుంది. పెరటిలో కూడా వెంటాడితే ఎవరైనా చూస్తే నవ్వరూ!

ఈ కొత్త పెళ్లికూతుళ్లకు యింత సిగ్గు ఉంటుం దని బసవయ్యకేం తెలుసు? బొట్టు మెళ్లో పడగానే 'చల్ మోహనరంగా! ఏటి గట్టునా యిల్లు గడుదాం పదరా,' అంటారని అనుకొన్నాడు కావాలి. తస్సా దియ్యా! పెళ్లయి రెండు మాసాలు కావచ్చినా వూ ఆ అనదు. అందుకు తగినట్టుగానే ఉందీ యింటి వ్యవ హారం కూడా. కర్మ చాలక ఈ బావ ఒకడు దాపురిం చాడు. ఈ మహానుభావుడేమో తోకంట నారాయణా అంటూ ఎప్పుడూ నాతోనే ఉండాలంటాడు. అదైనా కొంచెం సాయపడుతుందేమో అనుకొంటే అన్నారే అంటూ వెక్కిరిస్తూ వదినె కొంగే పట్టుకొని తిరగడం నేర్చుకొన్నది. ఓరి భగవాన్! ఇదేమిటి విచిత్రం! ఆకు నిండా పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించి రెండు పెదిమలనూ చేర్చి కుట్టినట్టుంది వ్యవహారం అనుకొన్నాడు.



ఆలోచించుకొంటుండగానే సుభద్ర ఆ ప్రక్కనే దూసుకుపోతున్నది. చప్పున ఏదో జ్ఞాపకం వచ్చినట్లు "నీళ్లు కావాలి," అన్నాడు. బసవయ్య నీళ్లు నములుతూ. సుభద్ర తిరిగి చూచి ఒక్క చిరునవ్వు విసరి వంటగదిలోకి వెళ్లిపోయింది. నీళ్లకోసం ఆ వైపే చూస్తున్నాడు బసవయ్య. నిమిషం గడిచింది.

రెండు, మూడు, నాలుగు, పది నిమిషాలు గడిచింది. పావుగంటైనా సుభద్ర బయటకి రాలేదు. 'మంచి పెళ్లాంరా బాబూ! మంచినీళ్లు కూడా యివ్వదేం?' అనుకొన్నాడు బసవయ్య. కొంచెం కోపం వచ్చింది. మళ్లీ నవ్వు కూడా వచ్చింది. ఇంతలో వంట గదిలో నుంచి కృష్ణమ్మ వచ్చి ఫలహారం తట్టను అక్కడ పెట్టింది. ఇది బాగుంది వ్యవహారం అనుకొన్నాడు బసవయ్య. నీళ్లివ్వదు. కాఫీ యివ్వదు. అన్నం పెట్టదు. పలకదు. ఇంత నిర్దాక్షిణ్యమైతే ఎట్లా? ఈ రెండు రోజులూ గడిచాక బసవయ్యంటే ఎంతటివాడో సుభద్రకు తెలిసేలా చేయాలి. ఏడు చెరువులు నీళ్లు త్రాగించాలి. బాగా ఉడికించాలి- అనుకొన్నాడు. ఆ ఫలహారాలు రుచిస్తేగా! బలేచేదుగా ఉన్నాయి. కాఫీ కూడా అంతే. ఇట్లా గుండెల గుబగుబలతో భగ భగ మండే ప్రణయానిలాలతో రెండు రోజులు గడిచి పోయాయి.

ఉగాది పండుగనాడు పెళ్లికొడుకు పీటమీద కూర్చున్నాడు. తలంటు గిన్నెలో బంగారు సవరరాలు వేసి నిండుకూ మంచి నూనె పోశారు. పెళ్లికూతురు వచ్చి తలంటాలి. ఎందరెన్ని చెప్పినా సుభద్ర ఒప్పుకోదే!

"ఆ సిగ్గును అలా ఉంచి ముందు వెళ్లి తలంటు. ఏమిటే మించిపోతున్నావు? ఈరోజు వచ్చిన వాడుకే రేపూ వస్తుంది. నడూ..." అంటూ చంద్రమ్మ కూతురిని ఈడ్చుకొని వచ్చింది.

ఓరి బాబో! నలుగురూ నాలుగు ప్రక్కల పిండి నలుగుల తట్టలెత్తుకొని నిలబడ్డారు.


"ఊ... కానియ్యవే వదినా!" అంటూ పకపకా మన్నది చెల్లెమ్మ.

"తప్పదమ్మా బంగారూ!" ఉడికించింది కృష్ణమ్మ.

"మీరు వూరుకొండి...." అంటూ వారించింది చంద్రమ్మ.

అరెరే! ఎంత కష్టం వచ్చిపడింది! వీళ్లందరికీ నా మీద యింత కసి ఎందుకో! అనుకొని నలుగురినీ ఒక్కసారి చూచి ఆ నూనెనంతా ఎత్తి బసవయ్య నెత్తి మీద పోసి తలంటు ప్రారంభించింది. అంతవరకూ నా దగ్గరకే రానంటుందే అని అఘోరిస్తుండిన బసవయ్య కుక్కిన పేనులాగా కిక్కురుమనకుండా తల వంచాడు!

*



బావ మరుదులూ వదినే ఆడబిడ్డల సరసాలతో ఉగాది పండుగ తియ్యగా గడిచిపోయింది. మూడవ రోజు ఉదయాన ప్రయాణాలు.

చెంగయ్య అనుకొన్నట్టుగానే ఏడు బండ్లు సిద్ధం చేసాడు. అన్నీ కొత్త ఎడ్లే. మూడు బండ్లలో మెత్తగా కసువు పరచి దానిమీద జమకాణాలు వేయించాడు. మిగిలిన నాలుగు బండ్ల నిండుకూ సామాన్లు సరిపో యాయి. వధూవరులు అలంకరించుకొని పెద్దలకు వందనాలు చేస్తూ వచ్చారు. ఒక్కొక్కరికీ దండం పెట్టినప్పుడల్లా ఒక్కొక్క తాంబూలం ఇస్తూ వచ్చారు. ఇట్లా వీధి పొడుగునా కన్పించిన వారికల్లా ఇవ్వడం అక్కడి ఆచారం. ఎవరు కన్పించినాసరే. మాల మాదిగ లైనా తాంబూలం ఇవ్వాలి. ఆ కడజాతి వారికి దండం పెట్టకపోయినా తాంబూలాలు అందించినపుడు వారు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తారు.

ఇట్లా వీధి వెంబడి వెడుతున్న ఉగాది పెండ్లి జంటను చూసి ముచ్చటపడే అమ్మలక్కలందరూ తలో విషయాన్ని గురించి మాట్లాడుతున్నారు. చాలా మంది ఆ కన్నులు సుభద్ర కట్టుకొన్న పట్టుచీరె మీద వాలినై. మరికొందరి చూపులేమో వరుసలు దీరి నిలబడ్డ బండ్లమీదికి పోయినై. ఎంత సామాను! సంసా రానికి కావలసిన సరంజామా అంతా ఉంది. ఇంట బుట్టిన ఆడబిడ్డకీ విధంగా సంతృప్తిగా పెట్ట గలగడం కూడా ఒక మహాదృష్టమే అనుకొన్నారు కొందరు.

బండి కూసులపైకి కన్పిస్తున్న హంస దీపాలు చాలా ముచ్చటగా ఉన్నాయి. ఫలహారాల అండాలపై పసుపు బట్టలను కప్పి ఉంచారు.

చంద్రమ్మ కనుకొలకుల్లో నీరు నిలిచింది. చెంగయ్య తనకు తెలియకనే ఆనందబాష్పాలను రాల్చుకొంటున్నాడు. ఇక ఆగితే కాలయాపన అవు తుందని బండ్లను కదిలించమన్నాడు సుబ్బయ్య. ఊరి పొలిమేరల వరకూ కిటకిటలాడుతూ వచ్చారు జనం. వారికంతా గూడా సుభద్రమీద ప్రత్యేకమైన అభిమానముంది. ఆమె నలుగురినీ ఆదరించి ఉన్నది. ఎముక లేని చెయ్యిగల ఇల్లాలవుతుందని అంటా రామెను. ఆ ఊరి చివరిలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయం వద్ద చేరారందరూ. పూజారి రంగయ్య వచ్చి కొబ్బరికాయ కొట్టి కర్పూరం వెలిగించాడు. వధూ వరులు దండం పెట్టుకొన్నారు. వారికి బండారిచ్చి తీర్థం కూడా యిచ్చారు పూజారి.

ఒక్కసారిగా సుభద్రకు దుఃఖం పొర్లుకొని వచ్చింది. భర్తతోపాటు వెడుతున్నాననే ఆనందం ఒక వైపున ఉన్నా తల్లిదండ్రులనూ స్వజనాన్నీ వదల బోతున్నాననే చింత మాత్రం ఆమెను వదలిపెట్టలేదు. ఆమె బావురమనబోయి సమాళించుకొన్నది. ఆ సమయంలో అందరి హృదయాలు ఎడబాటవు తున్నామనే భావంతో స్పందించిపోయినవి.

బండిలో కూర్చోమన్నాడు చెంగయ్య కూతుర్ని. ఆమెకు చేయూతనిచ్చి బండి ఎక్కించాడు. బసవయ్య. ప్రక్కన కిక్కురుమనకుండా కొండపల్లి బొమ్మలా కూచున్నది సుభద్ర.

సాగనంపను వచ్చిన వారందరూ ఆగిపోగా ఏడు బండ్లూ ఊరు దాటుకొన్నాయి. ఊరు వదులుతున్న కొద్దీ సుభద్రలో నున్న ఆందోళన కూడా తగ్గిపోవచ్చింది.

"ఇంకా సిగ్గెందుకు వదినా. తల కొంచెం పైకెత్తు," గడ్డంపట్టి పైకెత్తింది చెల్లెమ్మ. సుభద్ర కొద్దిగా తలను పైకెత్తింది. సన్నని వాగు వెంబడీ బండి పోతు న్నది. విరిసిన అడవిమల్లెల సువాసనలు గుప్పుగుప్పు మంటున్నవి. తలలో నుంచి జాలారిపూలు రాలిపో తుంటే వాటిని సవరించుకొన్నది. ప్రక్కన కూచున్న బసవయ్య మరీ దగ్గరగా జరిగి కూచుంటుంటే ఆమె సిగ్గుతో మళ్లీ తలవంచుకొన్నది.

ముందుపోతున్న బండికి వెనుక బండిలో సుబ్బయ్య, కృష్ణమ్మా కూచున్నారు. ఆ బండిలోనే యింకో ముగ్గురు ముత్తయిదువులు కూచుని లోకాభి రామాయణం మాట్లాడుకొంటున్నారు. వెనుక వచ్చే బండ్లు మాత్రం కొంచెం నెమ్మదిగానే వస్తున్నాయి. వాటిలో సామానులు ఉన్నాయి గనుక అవి రాలి పోకుండా బండ్లు నడపాలి. అందుకే బాగా వెనుక బడిపోయినవి.

"ఇంట్లో మాత్రం మా అన్న కన్పిస్తే పారిపోతుం టివే... ఇప్పుడింత పక్కన కరచుకొని కూచున్నా వెందుకూ," ఉడికించాలనే అన్నది చెల్లెమ్మ. సుభద్ర ఏమీ మాట్లాడనేలేదు. ఆమెకు తోడుగా ఆమె పక్షం

వాదించేవారా బండిలో ఎవరూ లేరు. ఉన్నవారంతా ఆ ముగ్గురూ.

"పలకవమ్మా బంగారూ," మెల్లగా గిల్లి పెట్టింది చెల్లెమ్మ.

ఉన్నట్టుండి సుభద్ర తలవంచుకొనే, "నువ్వూ మా అన్న ప్రక్కన కూర్చోక ఇంకెక్కడ కూచున్నావు," అన్నది.

"అమ్మబాబో! నీకు మాట్లాడ్డం కూడా వచ్చిన ట్లుందే..." అన్నది చెల్లెమ్మ.

అట్లా మాట్లాడుకుంటూ వెడుతుండగానే నీళ్లు తాగాలని చెప్పి కాలువ గట్టున బండి నిలప మన్నది చెల్లెమ్మ. బసవయ్య బండిని ఆపి చెల్లెమ్మ దిగాక తానూ దిగాడు.

"రా వదినా నీకు వద్దా," అన్నది చెల్లెమ్మ. "వూహూ," అన్నది సుభద్ర. అన్నాచెల్లెలిద్దరూ కాలువ లోకి దిగి నీళ్లు త్రాగుతున్న సమయంలో సుభద్ర పగ్గాలు పుచ్చుకొని బండిని కదిలించింది. పరుగో పరుగో అంటూ లంకించుకొన్నాయి. కోడెలు ఇట్లా అరమైలు దూరం బండిని పరుగెత్తించేలోగా బసవయ్య పరుగెత్తి వచ్చాడు. చెల్లెమ్మ నడవలేక రెండో బండిలో కూచున్నది.

బాగా దగ్గరికి వచ్చాక బండిని ఆపింది సుభద్ర. బసవయ్య బండెక్కుతూ, "బండి తోలడం కూడా వచ్చునే..." అంటూ ఆమె చేతిలోని పగ్గాలను అలాగే ఉంచి తాను వెనుకగా కూచున్నాడు.


ముందు బండి ముందే పోతున్నది. చెల్లెమ్మ కూడా రెండో బండిలోనే ఉండిపోయింది. ఎంత వేగంగా తోలినా ముందు బండి కన్పించకుండా మరీ ముందుకే దూసుకుపోతున్నది.

కొత్త దంపతులు బండిలో కూచున్న విషయం ఆ కొత్తకోడెలకు కూడా తెలిసిపోయి ఉంటుంది. ఎప్పుడూ ఎడతెగకుండా కన్పించే మనుష్యులూ, వదిలి పెట్టకుండా వెన్నంటే చెల్లెళ్లూ, బావలూ, మరదలూ కంటే ఈ కొత్తకోడెలంత మంచివి!

చల్లని గాలిలో, సెలయేటి గల గల పాటలను వింటూ, తోటలను పేటలను దాటుకొంటూ కోన లలో పాము మెలికలా సాగే జడుములో ఆ కొత్త దంపతులను తీసుకెడుతున్నవా కోడెలు.

మల్లెలకోనలో సెలయేటి గట్టున నూకాలమ్మ సత్రం వద్ద చద్ది అన్నం తినాలని బసవయ్యకు తెలుసు. అక్కడ ఆపమన్నాడు బండిని. చుట్టూ ఆకసా న్నంటే మామిడిచెట్లు. ఆ మధ్య ఉన్నదా సత్రం, ఒక మంచి నీళ్ల దిగుడు బావి. ఆ ప్రక్కనే చలువుబండ. ఎంత ప్రశాంతమైన చోటు....

వెనుక బండ్లు రావడానికి గంటన్నరైనా పడు తుంది. అంతవరకూ సుభద్ర, బసవన్న అక్కడే ఉండాలి. పంచాంగం ప్రకారం ఆ క్షణంలోనే మిధున లగ్నం ఆరంభమైంది. ❀



*Dear TANA Members,*

***Please visit http://matrimony.tana.org, for the new registrations. We encourage our single members to enroll and all others to share this information with their family and friends. We are excited and hoping this initiative leads to many success stories. TANA Matrimonial website not only allows our users to search for a future life partner but also offers a parenting network for families to interact with each other.***





శ్రీ అట్లూరి & జలపతి

# వంద రోజులు ఆడిన సినిమా!



ఒకప్పుడు ఒక సినిమా వంద రోజులు ఆడితే అది పెద్ద విజయం. నేడు రెండు వారాలు ఆడితే చాలు సంబరం. కరోనా కారణంగా అది కూడా సాధ్యపడలేదు. ఒక సినిమా వంద రోజులు ఆడే కాలం నుంచి ఏడాదికి వంద రోజులు మాత్రమే థియేటర్లు నడిపే పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో కేవలం 100 రోజులు మాత్రమే థియేటర్లు తెరుచుకున్నాయి. సంక్రాంతి జోష్ తీసుకొస్తే... వేసవి వ్యాపారం మొత్తంగా మూసుకునేలా చేసింది. ఇదంతా కరోనా రెండో వేవ్ వల్లే.

2020వ సంవత్సరంలో కరోనా మొదటి వేవ్ వల్ల సినిమా వ్యాపారం దెబ్బతింది. ఈ ఏడాది రెండో వేవ్ అతలాకుతలం చేసింది. ఇంకా మూడోది కూడా వస్తుందనే ప్రచారం నేపథ్యంలో 2021 ద్వితీయార్థం ఎలా ఉంటుందో ఇప్పుడే అంచనాకు రాలేం.

అయితే, థియేటర్లు తెరుచుకున్న ఈ వంద రోజుల్లో చాలా సినిమాలు మంచి విజయాన్ని నమోదు చేసుకున్నాయి.సంక్రాంతికి నాలుగు సినిమాలు విడుదలైతే అందులో రవితేజ నటించిన క్రాక్ పెద్ద విజయం సాధించింది. అలాగే డబ్బింగ్ సినిమాగా విడుదలైన మాస్టర్ కూడా మంచి విజయాన్ని పొందింది. దాంతో తెలుగు సినిమా వ్యాపారానికి మంచి ఉత్సాహం దక్కింది. ఏప్రిల్‌లో విడుదలైన వకీల్ సాబ్ వరకు వ్యాపారం రంజుగా సాగింది. ఏప్రిల్ రెండో వారం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో సినిమా థియేటర్లను మూసివేశారు.

మరి ఈ 100 రోజుల్లో ఆడిన సినిమాలేంటో చూద్దాం....



## క్రాక్

క్రాక్... 2021లో మొదటి హిట్టు. రవితేజ, శృతి హాసన్ జంటగా నటించారు. గోపీచంద్ మలినేని దర్శకుడు. క్రాక్ విడుదలకు ముందు రవితేజ ఖాతాలో నాలుగు అపజయాలున్నాయి. సంక్రాంతి పోటీలో నిలబడి గెలిచింది ఈ మూవీ. దాదాపు 30 కోట్ల రూపాయల వసూళ్లు వచ్చాయి. కథలో కొత్తదనం లేదు కానీ గోపీచంద్ నేరేషన్‌లో మంచి పట్టు ఉంది. పోరాట సన్నివేశాలు, తిక్క పోలీసు అధికారిగా రవితేజ నటన, వరలక్ష్మి శరత్ కుమార్, సముద్రఖని విల నిజం, సినిమాటోగ్రాఫీ కలిసొచ్చిన అంశాలు.



## మాస్టర్

తమిళ అనువాద చిత్రం. విజయ్ హీరోగా నటించారు. ఖైదీ ఫేమ్ విజయ్ కానగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పెట్టిన పెట్టుబడి సంపాదించుకొంది.

## 30 రోజుల్లో ప్రేమించడం ఎలా?

బుల్లితెరపై బాగా ప్రజాదరణ పొందిన ప్రదీప్ మాచిరాజు హీరోగా నటించిన మొదటి సినిమా ఇది. సినిమాలో నీలి నీలి ఆకాశం... అనే పాట విపరీతంగా వైరల్ అయింది. ఆ పాట పుణ్యమా అని మంచి కలెక్షన్లను రాబట్టుకొంది. పెట్టిన పెట్టుబడికి మించి వచ్చింది.

## జాంబిరెడ్డి

జాంబిరెడ్డి కూడా చిన్న చిత్రాల్లో మంచి విజయంగా చెప్పుకోవచ్చు. తెలుగులో ఇది మొదటి జొంబీ చిత్రం. కథ, కథనాల్లో ఉన్న క్రొత్తదనం వల్ల మొదటిరోజు ఓపెనింగ్ సంపాదించుకొంది. తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తీసిన జాంబిరెడ్డి దాదాపు 5 కోట్లు కలెక్ట్ చేసింది.

## ఉప్పెన

2021లో అత్యధిక లాభాలు తెచ్చిన రెండు సినిమాల్లో ఒకటి... ఉప్పెన. కొత్త హీరో, కొత్త హీరోయిన్, కొత్త దర్శకుడు... 15 కోట్ల బడ్జెట్. విడుదలకు ముందు ఏంటో రిస్క్ అనిపించిన ఈ చిత్రం రిలీజ్ తర్వాత అన్ని అంచనాలను తల కిందులు చేసింది. దాదాపు 50 కోట్లు కలెక్ట్ చేసింది. ఉప్పెన కథలో కొత్తదనం పాళ్లు తక్కువే. కానీ, ప్రేమించిన అమ్మాయి కారణంగా తన పురుషాంగం కోల్పోయిన ప్రేమికుడి త్యాగం, తన ప్రియుడు కోసం అమ్మాయి చేసే తెగింపు... జనాల్ని ఆకట్టుకొంది. దేవిశ్రీప్రసాద్ తన సంగీతంతో ప్రాణం పోశారు. సుకుమార్ స్క్రీన్ ప్లే, కొత్త దర్శకుడు బుచ్చిబాబు దర్శకత్వం, కొత్త హీరో వైష్ణవ్‌తేజ్, కొత్త భామ కృతి శెట్టి అందచందాలు కుర్రకారుని ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం టీవీల్లో కూడా బాగా ఆడింది.

## నాంది

అల్లరి నరేష్ అంటే హాస్యం. కామెడీ చిత్రాల హీరోగా పేరొందిన నరేష్ పూర్తి వైవిధ్యమైన నటన చూపిన చిత్రం... నాంది. కొత్త దర్శకుడు విజయ్ కనకమేడల తీసిన నాందికి విమర్శకుల ప్రశంసలు లభించాయి. సినిమా వసూళ్లపరంగా కూడా మెప్పించింది. నరేష్‌కి హీరోగా బాగా పేరు తెచ్చింది. అపజయాల నుంచి బయటపడేసింది. ఈ సినిమా ఇప్పుడు హిందీలో రీమేక్ కానుంది.




## జాతిరత్నాలు

ఈ ఏడాది అతిపెద్ద విజయాల్లో ఒకటి... జాతిరత్నాలు. కామెడీతో కాసులను లాగేసుకున్న చిత్రం. దాదాపు 4 కోట్లతో తీశారు. వచ్చిన వసూళ్లు 40 కోట్లు. అంటే పదింతలు లాభం. తీసినవారికి, కొన్న వారికి వచ్చిన లాభాన్నిబట్టి చూస్తే... 2021లో అతిపెద్ద హిట్... జాతిరత్నాలు.

నవీన్ పోలిశెట్టి, ప్రియదర్శి రామ్, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో యువ దర్శకుడు అనురాగ్ రూపొందించిన జాతిరత్నాలు పూర్తిస్థాయి హాస్య చిత్రం. ఆద్యంతం నవ్వులే. కథగా, కథనంగా పెద్ద మార్కులు సంపాదించుకోలేదు కానీ నవ్వుల విందు పంచింది. స్వప్న సినిమాపై స్వప్నదత్, ప్రియాంక నిర్మించిన మూవీ ఇది.

## వకీల్ సాబ్

2021 ప్రథమార్థంలో విడుదలైన ఏకైక అగ్ర కథానాయకుడి చిత్రం... వకీల్ సాబ్. దాదాపు మూడేళ్ల తర్వాత పవనకళ్యాణ్ నటించిన సినిమా కావడం కూడా సినిమాపై విపరీతమైన హైప్ వచ్చేలా చేసింది. ఏప్రిల్ 9న విడుదలైన వకీల్ సాబ్ కళ్లు చెదిరే ఓపెనింగ్స్ పొందింది. అయితే, మొదటి వారం తర్వాత కరోనా రెండో వేవ్ పెరగడంతో జనం థియేటర్ల వైపు రావడం మానేశారు. ఆ విధంగా ఈ సినిమా కలెక్షన్లపై ప్రభావం చూపింది.

అయినప్పటికీ, కరోనా తాకిడిలోనూ పవన్ కళ్యాణ్ సినిమాకి 100 కోట్లపైనే వసూళ్లు రావడం విశేషమే. 2021లో ఇప్పటివరకు వసూళ్ల పరంగా వకీల్ సాబ్‌దే పైచేయి.

శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందిన వకీల్ సాబ్ హిందీలో సూపర్ హిట్టయిన పింక్ చిత్రానికి రీమేక్. హిందీ సినిమాతో దీన్ని పోల్చలేం. పవన్ కళ్యాణ్‌కున్న ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకొని చాలా కమర్షియల్ పంథాలో తీశారు. పవన్‌కళ్యాణ్‌కి తన రెండో ఇన్నింగ్స్ విజయంతో మొదలవడం విశేషం. నిర్మాత దిల్ రాజ్... పవన్‌కళ్యాణ్‌తో తీసిన మొదటి సినిమా ఇది.

## ఓటిటి సినిమాల సందడి

థియేటర్లను వదిలి ఒటిటి వేదికపై విడుదలవుతున్న సినిమాల సంఖ్య ఇటీవల బాగా పెరిగింది. 2021 తొలి ఆరు నెలలలో ఇలాంటి చిత్రాలు దాదాపు పది వచ్చాయి. చిన్న కథతో ప్రయోగాలు చేసిన వాటిలో ఒక మూడింటికి మాత్రమే కాస్త పేరు వచ్చింది. తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన మెయిల్, అర్ధ శతాబ్దం చిత్రాలు ఆకట్టుకోలేకపోయాయి. అలాగే, నిత్యమీనన్, రీతూవర్మ హీరోయిన్లుగా అశోక్ సెల్వం హీరోగా వచ్చిన నిన్నిలా నిన్నిలా కూడా పెద్దగా








ఆకర్షించలేదు పచ్చీస్ అనే చిత్రం ఫలితం కూడా అంతే.

విలక్షణమైనవి అనిపించుకున్నవి మాత్రమే మూడే. అవి...

### సినిమాబండి

ఇది చిన్న చిత్రం... మంచి ప్రయత్నం. ఒక ఊరిలో ఆటో నడుపుకునే యువకుడికి డిజిటల్ కెమెరా దొరుకుతుంది. ఆ కెమెరాతో తమ ఊళ్లోనే సినిమా తీసేందుకు ఆ ఆటోడ్రైవర్, అతని మిత్రుడు చేసే ప్రయత్నమే... సినిమాబండి. కొత్త దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తీసిన ఈ సినిమా నెట్ ఫ్లిక్స్‌లో విడుదలైంది. మంచి ప్రశంసలు లభించాయి. హాస్య భరితంగా సాగే ఈ కథలో పాత్రలు ఆకట్టుకుంటాయి.




సహజమైన నటన, మాండలికంలో సంభాషణలు అదనపు ఆకర్షణ.

### ఏక్ మినీ కథ

ఏక్ మినీ కథలో ఒక ఇబ్బందికరమైన అంశాన్ని స్పృశించారు. ఈ కథలో కథానాయకుడిది విచిత్రమైన సమస్య. తనది చిన్నగా ఉందని భావించే పెద్ద మానసిక సమస్య. ఈ పాయింట్‌ని దర్శకుడు, రచయిత హాస్యం జోడించి చెప్పారు. కొంతవరకు విజయం సాధించినా, చివరికి మూసపద్ధతిలోనే వెళ్లి మిశ్రమ రివ్యూస్‌ని ఆదుకున్నారు మేకర్స్. అయితే, అమెజాన్ ప్రైమ్‌లో బాగా విజయం సాధించింది. ఇందులో హీరోనా నటించిన సంతోష్ శోభన్ ఇప్పుడు ఐదు సినిమాల్లో నటిస్తున్నాడు.



### పిట్ట కథలు

తరుణ్ భాస్కర్, నందినిరెడ్డి, నాగ్ అశ్విన్, సంకల్ప్ రెడ్డి... కొత్త ఆలోచనలతో కూడిన నవతరం దర్శకులు. ఈ నలుగురు చెరో కథని డైరెక్ట్ చేసి గుచ్చిన కథల సమాహారమే... పిట్ట కథలు. నెట్ ఫ్లిక్స్‌లో విడుదలైంది. నందినిరెడ్డి, తరుణ్‌భాస్కర్ తీసిన కథలకు మంచి పేరు వచ్చింది. మిగతా రెండు కథలు మెప్పించలేకపోయాయి. అయితే, ఇందులో మంచు లక్ష్మి, సత్యదేవ్, ఇషా రెబ్బ, అమలాపాల్, జగపతి బాబు వంటి స్టార్స్ నటించడంతో కొన్నాళ్లు సోషల్ మీడియాలో ఈ మూవీ సందడి చేసింది. ❀

UNDAVALLI CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

668 LUXURY APARTMENTS

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io